# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

బుధవారం 31 జనవరి 2024 : పేజీలు 13


# నిజం ఆలస్యమైనా గెలుస్తుంది

-ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో సుప్రీంకోర్టు తీర్పు జగన్ రెడ్డికి ఎదురు దెబ్బ

-వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను మరియు దుశ్చర్యలపై మండిపడ్డ టిడిపి నాయకులు




**పులివెందుల మేజర్ న్యూస్:** నిజా నిజాలు గెలవడానికి కొద్దిగా ఆలస్యం కావచ్చు గాని కచ్చితంగా నిజమే గెలుస్తుందని ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు నాయుడుపై పెట్టినటువంటి కేసులకు సంబంధించి సుప్రీం కోర్టు ఇచ్చినటువంటి తీర్పు జగన్ రెడ్డి ప్రభుత్వానికి ఎదురుదెబ్బ అని వైకాపా ప్రభుత్వ దుశ్చర్యలపై మంగళవారం ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు మండిపడ్డారు. మంగళవారం పులివెందుల టిడిపి కార్యాలయంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి అశోక్

మిగతా 2లో

-దేశంలోనూ రాష్ట్రంలోను మరలా ఒకే సారి ఎన్నికలు

-ఇంకా అభ్యర్థుల ఖరారులోనే టిడిపి, వైఎస్ఆర్సిపి

-టికెట్ వస్తాయా.. రాదా అన్న సందిగ్ధంలోవైసిపి సిట్టింగ్ ఎమ్మెల్యేలు

-వలసలుగా వెళుతున్న సిట్టింగ్ ఎమ్మెల్యేలు

-ఎవరు పోతెనేం...

-బటన్ నొక్కాం..ప్రజలే ఓట్లు వేస్తారన్న ఆలోచనలో సీఎం

-వేచి చూడాల్సిందే అంటున్న ఇరు పార్టీలు

## దగ్గర పడుతున్న ఎన్నికలు

# ప్రధాన పార్టీలు బిజీ బిజీ





**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు రాబోతున్నాయి. ఇప్పటికే అధికార పార్టీకి చెందిన కొందరి ఎమ్మెల్యేలో వలసదారి పట్టడం జరుగుతోంది. అదేవిధంగా ప్రస్తుతం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కొంత మేరకు జాబితాను కూడా అభ్యర్థులను ఖరారు చేస్తూ విడుదల కూడా చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వ మాత్రం సంక్షేమం పేరుతో అన్ని పథకాలను అర్హులైన వారికి వాలంటీర్ల ద్వారా చేరవేయడం కాకుండా ప్రతి ఒక్కరికి లబ్ధి పొందేలా ప్రతి పథకాన్ని అందజేశామని నేరుగా అర్హుల అకౌంట్లోకి వారి విధులను జమ చేయడం కూడా జరిగిందని దీంతో ప్రజల ఓటే తమకు శిరోధారియమని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధీమాతో ఉన్నట్లు పార్టీ చెబుతోంది.పార్టీలో సక్రమంగా పనిచేయని వారిని మాత్రమే పంపించేశామంటూ ఓవైపు పార్టీ చెప్పుకుంటుండగా మరోవైపు తమకు నచ్చకే వచ్చేసాము అని చెప్పేసి బయటికి వచ్చిన ఎమ్మెల్యేలు బయట ప్రచారాలు చేయడం జరుగుతోంది. టిడిపి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాత్రం ఇంకా టికెట్ల విషయంలో అభ్యర్థులను నేటికీ ఖరారు చేయకపోవడంతో వైసీపీలో నుండి బయటకు వచ్చేసిన మరికొందరు ఎమ్మెల్యేలు కూడా టిడిపి వైపు టికెట్ కోసం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఒక టికెట్ కోసం టిడిపిలో నలుగురు ఐదు మంది పోటీ పడడంతో టికెట్ ఎవరికి ఇవ్వాలన్న సందిగ్ధంలో మాజీ సీఎం కూడా దూర ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది కొత్తవారిని పెడితే నెగ్గుతారా పాతవారిని పెడితే కలిసిపోతారా అన్న పార్టీ అభ్యర్థులపై దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికే టిడిపి జాబితాను కూడా కొంతమేరకు సిద్ధం చేసినట్లు కూడా సమాచారం. నెల ఆఖరిలో కూడా ఇరు పార్టీలకు సంబంధించి జాబితా విడుదలయ్యే అవకాశాలు ఉన్నట్లు కొంతమంది ప్రముఖుల నుండి అందిన సమాచారం. ఇదేవిధంగా 2004, 2009, 2014 లలో పార్లమెంటుకు, అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. 2004,2009లలో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మ్రోగించింది. ఆ సమయాల్లో వైఎస్ రాజశేఖర్రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ నేతగా ఉన్నారు. తరువాత కొంత కాలానికి వైఎస్ఆర్ కాలధర్మం చెందారు. ఆవెంటనే రాష్ట్రం విడిపోవడం తరువాత వచ్చిన ఎన్నికల్లో అంటే 2014 వచ్చిన ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ విజయఢంకా మోగించింది. వైఎస్ఆర్ తనయుడు వైఎస్ జగన్ ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తొలిసారిగా పోటీపడి ప్రతిపక్ష హెరీదాలో నిలిచింది. తరువాత 2019లో జరిగిన ఎన్ని కల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయఢంకా మోగించింది. ప్రస్తుతం 2024 మార్చి, ఏప్రిల్ నెలల్లో సాధారణ ఎన్నికలు జరుగ నున్నాయి. ఈ ఎన్నికల ల్లో ప్రస్తుతం అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా, ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీలు పొత్తుతో పోటీ చేయడానికి సన్నాహాలు చేసికుంటున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికే అనేక అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిం చినట్లు చెబుతూ ప్రజల ముందుకు సాగిపోతున్నారు. అంతేకాకుండా ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకుపోతున్నట్లు సీఎం చెబుతూ ప్రజల్లోకి వెళుతున్నారు. ఇక నెలలోనే కేంద్ర, రాష్ట్ర సాధారణ ఎన్నికల కోడ్ వెలువడే అవకాశం ఉంది. ఈ సారి తెలుగుదేశం, జనసేన కలసి, వైఎస్ఆర్ సీపీ ఒంటరిగా తీవ్రమైన పోటీ ఏర్పడే అవకాశం ఉంది. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించిందని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కుమారుడు మాజీ మంత్రి నారాలోకేష్ పాదయాత్ర నిర్వహించారు. ఈ పాద యాత్ర ఈ డిసెంబరులో ముగిసింది. పాదయాత్రలకు భారీగా జనాలు హాజరయ్యారు. చేసిన పనులు తమను గెలిపిస్తాయని అధికార వైఎస్ఆర్సిపి ధీమాగా ఉండగా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు తమను గెలిపిస్తాయి.అంటూ

మిగతా 2లో

## ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం ఎక్కడ..

# సోలార్ ప్రాజెక్టు కట్టకుండా నిరుద్యోగులకు మోసం

-టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని మైలవరం మండలం పరిధిలోగల ఏసి సి సిమెంట్ ఫ్యాక్టరీని నిర్మించకుండా ప్రజలను మోసం చేస్తున్న వైఎస్ జగన్ ప్రభుత్వం అని అన్నారు మంగళవారం జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం మండలం తలమంచిపట్నం, కోణానంతపురం గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి



మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్రెడ్డి పేదమధ్య తరగతి వారిని నిరుద్యోగులను తీవ్ర ఇబ్బంది పాలు చేశారన్నారు. ఇంటి పన్ను, కరెంటు చార్జీలు, బస్సు చార్జీలు,పెంచారన్నారు. స్టీల్ ఫ్యాక్టరీ, ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ, సోలార్ ప్రాజెక్టు, కట్టకుండా నిరుద్యోగులకు మోసం చేశారన్నారు. చంద్రబాబు నాయుడు ను అధికారంలోకి వస్తే తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతూ ఉంటే వారందరికీ ఒక్కొక్కరికి 15000 ఇస్తారన్నారు. ఆడబిడ్డ నిధి ద్వారా 18 ఏళ్ల నుండిన ప్రతిస్త్రీకి నెలకు 1500 రూపాయలు ఇస్తారన్నారు. దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారన్నారు. మాజీ ఎమ్మెల్సీ శివనాథ్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, దేవగుడి యూత్, ఉన్న తోట బ్రదర్స్, పెద్ద సంజీవ, లక్ష్మణ్ నాయుడు, చిన్న సంజీవ, శ్రీనివాస నాయుడు, సాయి,నారాయణ స్వామి, చెంగయ్య, ప్రసాద్, లక్షమయ్య, గంగన్న, వెంకట శివుడు, రాముడు,బాబుల్ రెడ్డి, రామచంద్రుడు, సంజీవ, ఉమానాద్, బాలుడు, సుబ్బయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిందితునిని కఠినంగా శిక్షించాలి

-ఆడబిడ్డలకు ఈ ప్రభుత్వంలో ఏమాత్రం రక్షణ లేదు

-దిశా చట్టం ఎక్కడ జగన్ రెడ్డి?

-ఆర్ రమేష్ కుమార్ రెడ్డి రాయచోటి టిడిపి ఇంచార్జ్

**గాలివీడు మేజర్ న్యూస్:** గాలివీడు మండలం, కమలామర్రి గ్రామంలో ఐదు సంవత్సరాల చిన్నారిపై జరిగిన అఘాయిత్యము నా మనసు ను కలిసి వేసిందని ఈ దారుణానికి పాల్పడిన నిందితుని వెంటనే కఠినంగా శిక్షించాలని , ఆడబిడ్డలకు ఈ ప్రభుత్వంలో రక్షణ పూర్తిగా కరువైందని ఏం జగన్మోహన్ రెడ్డి నువ్వు తెచ్చిన దిశా చట్టం ఏమైందని రాయచోటి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి గారు ఈ ప్రభుత్వం పై మండిపడ్డారు. మంగళవారం రోజు సాయంత్రం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసలు మానవత్వం మంట కలిసి పోయేలా ఒక మానవ మృగం ఒక పసిపాపపై అత్యాచారానికి పాల్ప డడంనన్ను దిగ్భ్రాంతికి గురి చేసిందని, అసలు ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు చిన్న పిల్లలకు కూడా రక్షణ పూర్తిగా కరువైందని అసలు ఈ జగన్మోహన్ రెడ్డి ఈయన మంత్రులు మరీ ముఖ్యంగా నోరు చించుకొనీ మాట్లాడే మహిళా మంత్రులు ఏమయ్యారని ఈ సంఘటనపై మాట్లాడాలని ఆయన ధ్వజమెత్తారు అసలు రాష్ట్రంలో పసిపిల్లల నుంచి పండు ముసలి వరకు అత్యాచారాలు హత్యలు పరిపాటిగా మారాయని దీనంతటికీ కారణం చట్టాల అమలులో ఉన్న లోపాలేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అశ్లీల సాహిత్యము,వెబ్సైట్లు, మాదకద్రవ్యాలు వీటన్నింటిని పూర్తిస్థాయిలో నిషేధించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న ముస్లిం మైనారిటీ నాయకులు మహబూబ్ వలీ వేమిరెడ్డి సుబ్బారెడ్డి, వేమిరెడ్డి మోహన్ రెడ్డి ,మూగి శ్రీరాములు, కలాడి వినయ్ కుమార్ రెడ్డిలు కూడా ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు.



## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బాబు రావాలి

**-బాబుకి షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో బీటెక్ రవి**



**పులివెందుల మేజర్ న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి చెందాలి అంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా రావాలి అని బాబుకు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు . ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం పులివెందుల మున్సిపాలిటీలో సుజాత హాల్ ఏరియా రజిక కాలనీ చిన్నకొండారెడ్డి కాలనీ వాసవి కాలనీ జయమ్మ కాలనీలలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ బీటెక్ రవితో అడుగేద్దాం కార్యక్రమంలో పాల్గొన్న బీటెక్ రవి సతీమణి లతా రెడ్డి టీడీపీ -జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ స్థానిక ప్రజలకు వివరించడంజరిగింది. ఈకార్యక్రమంలో బ్రాహ్మణపల్లి వెంకట్రామిరెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, కొరియర్ ప్రసాద్, కాసిం, మా భాష ,మరియు అ కాలనీలోని నాయకులు కార్యకర్తలు మరియు పులివెందుల మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం



**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** మండలంలోని పెదనపాడు గ్రామంలో మంగళవారం జమ్మల మడుగు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి భూపేష్ సుబ్బిరామిరెడ్డి తల్లి సరస్వతి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలనే సంకల్పంతో ఉన్న టిడిపి ప్రభుత్వాన్ని తెచ్చుకుంటే అభివృద్ధి సాధ్యమవుతుందని,సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా తన కుమారుడిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల మండల తెలుగుదేశం పార్టీ బాధ్యతలు మోహన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కోడూరు రాజారెడ్డి, చాంద్ భాషా,మధుసూదన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, నిత్య వర్ధన్ రెడ్డి, మహేష్ రెడ్డి, రమణయ్య, బాల గంగిరెడ్డి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ బాటలో నడవాలి

**- ఆర్కేవ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా**



**వేంపల్లె మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీ బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఎన్ఎస్ఎస్-9 ఆధ్వర్యంలో మంగళవారం ట్రిపుల్ ఐటీలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ గాంధీజీ స్వాతంత్ర్య ముందు, తరువాత చేసిన సేవల గురించి విధ్యార్థులకు వివరించారు. కేవలం భారత దేశానికే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా తనదైన శైలిలో చెరగని ముద్ర వేశారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జిలాని, అపర్ణ, ఇందుమతి, డాక్టర్ తిరుపతిరెడ్డి, డాక్టర్ విశ్వనాథరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అనిల్ కుమార్ రెడ్డి, సమన్వయకర్త డాక్టర్ మధుసూదన తదితరులు పాల్గొన్నారు.

## గనులలో ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి

**-డైరెక్టర్ జనరల్ మైన్స్ సేఫ్టీ అధికారి పెద్దిరెడ్డి రఘుపతి**

**పులివెందుల మేజర్ న్యూస్:** గనులలో ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్క యజమాని తగిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా కార్మికులు సిలి కోసిస్ సంబంధించి అవగాహన కలిగి ఉండాలని డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ అధికారి పెద్దిరెడ్డి రఘుపతి పేర్కొన్నారు పులివెందుల పట్టణంలో మంగళవారం గనులలో సేఫ్టీ నివారణకు సంబంధించి కార్మికులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గనులలో కార్మికుల భద్రతకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా మైనింగ్ నిర్వహించే ప్రాంతాలలో కార్మికులకు తరచుగా సిలికోసిస్ సంబంధించి వంటి రోగాల బారిన పడడం జరుగుతుందని వాటిపై అవగాహన కలిగిఉండి ఎప్పటికప్పుడు నివారణ చర్యలు పోవాల్సినటువంటి జాగ్రత్తలను కార్మికులకు తెలియజేయాల్సిన బాధ్యత యజమానిపై కలదని సూచనలు సలహాలు అందించారు. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైండ్ సేఫ్టీ అధికారి అప్పలనాయుడు ఓనర్ మరియు మైన్స్ అసోసియేషన్స్ ప్రెసిడెంట్ ప్రతాప్ రెడ్డి కార్మికులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.






## నిజం ఆలస్యమైనా గెలుస్తుంది

**(మొదటి పేజీ తరువాయి)**ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసుల్లో ఇన్నర్ రింగ్ రోడ్డు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు జగన్ రెడ్డి ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది అని, చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దు చేయాలని ప్రభుత్వం వేసినటువంటి పిటిషన్ను సుప్రీంకోర్టు కొట్టి వేసిందని, చంద్రబాబు నాయుడును ఇబ్బంది పెట్టాలని చూస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు అని, అధికార గర్వంతో జగన్ రెడ్డి అండ్ కో పెట్టిన కేసులు తప్పుడు కేసులు అని సుప్రీంకోర్టు తీర్పుతో వెల్లడి అయిందని, ఐ ఆర్ ఆర్ కేసులో సహా నిందితులపై ఉన్నటువంటి ఉత్తర్వులు చంద్రబాబుకు వర్తిస్తాయి అన్నది సుప్రీంకోర్టు తీర్పు సారాంశం అని, ఇప్పటికైనా సుప్రీంకోర్టు తీర్పుతో వైసిపి నాయకులు మరియు జగన్ రెడ్డి సిగ్గుపడాలని ప్రతిపక్ష నాయకులపై తప్పుడు కేసులు పెడుతూ ప్రజాధనాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని అక్రమ కేసులు పెట్టి రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవాలని చూస్తున్నారని, జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబు వెంటనే ఉన్నారు అని, ప్రభుత్వ వైఫల్యాలను రా కదలిరా ద్వారా ఎత్తిచూపుతో నెలరోజులపాటు అవిశ్రాంతంగా జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో చంద్రబాబు నాయుడు సఫలం అయ్యాడని, అందుకు చంద్రబాబు నాయుడు సభలకు వస్తున్నటువంటి ప్రజా ఆదరణ వాటికి ఉదాహరణ అని, వైకాపా ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్లో మహిళలపై నేరాలు 43% పెరిగి దేశంలో ఆంధ్రప్రదేశ్ ఆరవ స్థానంలో కలగని ఆంధ్రప్రదేశ్లో రైతుల ఆత్మహత్యలు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఎక్కువయ్యాయని అన్ని రంగాలలో ప్రభుత్వ వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, రాబోవు రోజులలో టిడిపి ప్రకటించినటువంటి మేనిఫెస్టో పై నమ్మకంతో టిడిపి గెలుపును నిర్ణయించగలరని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనాలోచిత ఆలోచనలతో అన్ని వర్గాలను అణగదొక్కుతూ కనీసం సొంత పార్టీలోని వైకాపా నాయకులను సంతృప్తి పరచక అభాసు పాలు అవుతున్నారని, వాటికి నిదర్శనాలే ఇటీవల సెట్టింగ్ ఎమ్మెల్యేలు ఎంపీలు జగన్ రెడ్డి నియంతృత్వ పోగడాలపై అసహనం వ్యక్తం చేస్తూ పార్టీ మరియు రాజ్యాంగ పదవులకు రాజీనామాలు చేసి అనుభవజ్ఞుడు అయినటువంటి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా పనిచేసేందుకు టిడిపి సభ్యత్వాన్ని స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్ర మొత్తం జగన్ రెడ్డి పై వ్యతిరేకతతో చంద్రబాబుకు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి నాగిరెడ్డి సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి యువ నాయకులు అమర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రధాన పార్టీలు బిజీ బిజీ











**(మొదటి పేజీ తరువాయి)** తెలుగుదేశం పార్టీఅంటోంది. తెలుగుదేశంలో అభ్యర్థుల ఎంపికపై చర్చలు మొదలయ్యాయి. సినీస్టార్ పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీ చేసేందుకు సిద్ధమైంది. తమకు వచ్చిన నియోజక వర్గాలలో మంచి గానే నాయకులకోసం ఎదురు చూస్తోంది. స్థాయి నాయకులు కూడా వస్తే చేర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. రాయలసీమలో మరి కొన్ని చోట్ల వైకాపాకు బలమైన నాయకత్వం ఉంది. ఇక తెలుగుదేశం పార్టీకి కోస్తాంధ్రాలో మంచి బలం ఉంది. ఇక జనసేనకు అక్కడక్కడా కొన్ని ప్రాంతాల్లో ఓటర్ల మాత్రమే బలం ఉంది. రాష్ట్రం లో ప్రస్తుతం 25 పార్లమెంటు, 175 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. కొన్ని రోజుల్లో జరిగే సాధారణ ఎన్నికల్లో అన్ని నియోజక పార్టీల వర్గాల్లో ఎన్నికలు జరుగనున్నాయి. ప్రస్తుతం వైఎస్ఆర్ వాటిని పార్టీ అధికారంలో కొనసాగుతోంది. 88 సీట్లు లభిస్తే వివిధ అధికారాన్ని దక్కించు కోవచ్చు. అయితే 2014 ఎన్నికల్లో టీడీపీకి 102 స్థానా లు లభించాయి. బీజేపీకి 4 సీట్లు, వచ్చాయి. వైకాపాకు 67 స్థానాలు దక్కాయి. అయితే తరువాత కొంతమంది వైకాపా ఎమ్మెల్యేలు తెలుగు దేశంగా పార్టీలోకి వెళ్ళిపోయారు. రాష్ట్రంలో గతంలో 13 జిల్లాలు ఉండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ కార్టీ ప్రభుత్వం వాటిని రెండింతలు చేసింది. గత ఎన్నిల్లో అంటే 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 175కు గాను 151 సీట్లను అంటే భారీగా స్థానాలను సాధించుకుంది. అప్పుడు తెలుగుదేశంపార్టీ కేవలం 23 స్థానాలకే పరిమితం అయింది. జనసేన పార్టీ ఒక్క స్థానానికి మాత్రమే పరిమితమైంది. ఇక బీజే పీ ఒక్క స్థానం కూడా లేకుండా ఘోరంగా పరాజయం ఈ సారి ఎన్నికలు హెరీరాహెూరీగా జరుగనున్నాయి. తెలుగుదేశం, జనసేన పార్టీలు కలసి పోటీ చేయబోతున్నాయి. ఇక బీజేపీ కార్యాచరణ ఇంకా అవగతం. కావడంలేదు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఒంటరి పోటీ చేయబోతోంది. ఇక జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్లో పోటీ చేసేందుకు పావులు కదుపు . సంక్రాంతి పండుగ తర్వాత రాజకీయ పార్టీల వ్యూహాలు ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. కేంద్ర ఏఎన్నికల సంఘం కూడా ఎన్నికలకు సన్నద్ధమైంది. కొత్త జాబితా తయారీ, కొత్త ఓటర్ల నమోదు లాంటి కా ర్యక్రమాలతో పాటు అధికారుల మార్పు చేర్పులు తదితర అంశాలపై కూడా చర్యలు తీసుకుంటోంది. రాజకీ య నుంచి అభ్యంతరాలు, ఫిర్యాదులు తీసుకుంటోంది. సరిచేసేందుకు చర్యలు కూడా తీసుకుంటోంది. పార్టీలు కూడా ఎన్నిక సంఘాన్ని కలిసి ఫిర్యాదులు చేస్తున్నాయి. మొత్తానికి ఎన్నికల వేడి పూర్తిగా రాజుకుంది. ప్రజల్లో కూడా ఈ సారి ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది. పార్టీ ఓటమిపాలవుతుంది అన్న దానిపైకూడా తీవ్రంచర్చ జరుగు తోంది. కొన్నిచోట్ల అప్పుడే ఏ పార్టీ అధి కారంలోకి వస్తుందో అనే దానిపై వందేలు కూడా కాస్తున్నారు. అన్ని పార్టీలు అభ్యర్థుల ఎంపికపై తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. ఇందువల్ల కొందరిలో టికెట్లు వస్తాయో రావోనన్న భయంతో జ్వరం తెచ్చుకుంటున్నారు. కొందరై తే ఏడ్వను కూడా ఏడుస్తున్నారు. టికెట్లు రావని తెలిసిన వారు ఇతరపార్టీలవైపు చూస్తున్నారు. ప్రతి ఎన్నికల్లోనూ కొందరికి టికెట్లు రాకపోవడం వారు ఇతర పార్టీలోకి వెళ్ళిపోవడం జరుగుతూ ఉంటుంది. ఇప్పటికే పార్టీలు మా రడం మొదలైంది. అంతేకాకుండా టికెట్లు తమకు వస్తాయా రావా అన్న సందిగ్ధంలో కూడా కొందరు పార్టీ ఇన్చార్జిలతో పాటు నిత్యం కార్యక్రమాల్లో పాల్గొనే అభ్యర్థులు ఆలోచనలో పడిపోయారు. ఏదిఏమైనా టిడిపి వైఎస్ఆర్సిపి పార్టీలకు సంబంధించి పూర్తి జాబితా వెలువడినంతవరకు గెలుపోటముల గురించి చెప్పలేమని పలువురు సీనియర్ నేతలు చెప్పుకుంటున్నారు.



## అదనపు గదులను ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి ఆంజాద్ భాష

**దువ్వూరు, మేజర్ న్యూస్ :**దువ్వూరు మండలం పుల్లారెడ్డి పేట గ్రామంలో శ్రీ లక్ష్మీ శ్రీనివాస జూనియర్ కళాశాల యందు నూతన అదనపు తరగతి గదులను ప్రారంభించిన డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి లు,ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నాగిరెడ్డిమైదుకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహాదారు ఓబుళకొండారెడ్డి, ఎంపీపీ జయచంద్రారెడ్డి వైసీపీ నాయకులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి

**-జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి**



**నందలూరు మేజర్ న్యూస్:** విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఉమ్మడి కడప జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి,ఎంపీపీ మేడ విజయ భాస్కర్ రెడ్డిలు సూచించారు. జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన అఫ్రీన్, ఆర్షియా తస్లీమ్‌లను గొబ్బిళ్ళ అక్షర పాఠశాల యాజమాన్యం,ఆపాఠశాలలో బుధవారం ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఆకేపాటి, మేడ మాట్లాడుతూ జాతీయస్థాయిలో ప్రతిఏటజరిగే నేషనల్ స్టూడెంట్ ఇన్నోవేషన్ చాలెంజ్ (ఎన్ఎస్ఐసి) పోటీలలో 2023-24 సంవత్సరానికి గాను బెంగుళూరులో జరిగిన ఫైనల్స్ పోటీలలో విద్యార్థులు అఫ్రీన్, ఆర్షియా తస్లీమ్‌లు గోల్డ్‌మెడల్‌సాధించి నందలూరు కీర్తిప్రతిష్టతలను మరోసారి పెంపొందించారని అన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తున్న కరెస్పాండెంట్స్ గొబ్బిళ్ళ త్రినాథ్, గొబ్బిళ్ళ శ్రీనాథ్,మెంటార్ వర ప్రసాద్ లను అభినందించారు. మండల విద్యాశాఖ అధికారి అనంత కృష్ణ గడికోట వెంకట సుబ్బారెడ్డి, రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పోలి మురళి,గీతాల నరసింహ రెడ్డి, అరిగే సౌమిత్రి, ఆడపూరు సుబ్బారెడ్డి, ఇబ్బు, గంప సుధాకర్, గుణ యాదవ్, అజీజ్ సాహెబ్, అరిగే మని, అరిగే అరె బాబు, గుండు మల్లి, మధు యాదవ్, ఏఎస్ఐ శంకర్ నాయక్,మండల టీచర్స్ అసోసియేషన్ తరపున రౌఫ్‌బాషా, కృపానందం, హరినాథ్‌లు.ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గాంధేయవాదం నేటి సమాజానికి ఆదర్శం



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:**రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అహింస, సత్యాగ్రహం ఆయుధాలుగా తెల్లవారిని గడగడలాడించి, భారతదేశ స్వాతంత్ర సముపార్జన కోసం తన జీవితాన్ని అంకితంచేసిన త్యాగధనుడు, యుగపురుషుడు మహాత్మా గాంధీ అని, ప్రపంచంలోని ఎన్నోరక్తరహిత విప్లవాలకు, ఎంతోమందిశాంతియుతంగా ఉద్యమాలు చేయడానికి మార్గదర్శిగా నిలిచి, విశ్వశాంతి కపోతంగా మహాత్మా గాంధీ చిరస్మరణీయంగా నిలిచిపోయారని, నేటి హింసాత్మక సమాజానికి గాంధీయవాదమే సరైన ఔషధమని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ నాయకులు పేర్కొన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల వికలాంగుల కమిటీ భవనంలో ఆర్సిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో పలువురు రెడ్డినాయకులు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనంపాటించారు. ఈ సందర్భంగా ఇటీవల అనారోగ్యానికి గురైన కిడ్నీ వ్యాధిగ్రస్తుని కుటుంబానికి విద్యుత్ శాఖలో పనిచేస్తున్న దివ్యాంగ ఉద్యోగి జోసఫ్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అంతకుమునుపు తెల్లవారుజామున పట్టణంలోని వివిధ కూడళ్లు, బస్టాండ్ తదితర ప్రాంతాలలో నిద్రిస్తున్న నిరాశ్రయులకు ,అనాధలకు, మతిస్థిమితం లేనివారికి రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ నాయకులు దుప్పట్లు పంపిణీచేసి వారికి చేయూత నందించారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, ఆర్సిడిఎస్ నాయకులు చప్పిడి కృష్ణారెడ్డి, ప్రదీప్ రెడ్డి, రామాపురం శ్రీనివాసరెడ్డి, జోసఫ్ రెడ్డి, చంద్రఓబుల రెడ్డి, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్**



జాతీయ కుష్టి నిర్మూలన కార్యక్రమం స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమము కామనూరు చన్నమ రాజు పల్లె సోముల వారిపల్లె నందు వైద్యాధికారి డా.హనీఫ్ బాబ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో వైద్యాధికారి మాట్లాడుతూ జనవరి 30 నుండి ఫిబ్రవరి 13వ తారీకు వరకు ఈ స్పర్శ వ్యాధి అవగాహన కార్యక్రమం సచివాలయాల పరిధిలోని గ్రామాల యందు అవగాహన కార్యక్రమంను సీహెచ్ఓ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలచే, ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు. ఈ. కుష్టు వ్యాధి సులభంగా గుర్తించవచ్చు మరియు దీనిని చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చు అని మరో వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. సమాజంలో ఉన్న వివక్షతను ముగిద్దాం గౌరవాన్ని ప్రజలతో విద్యార్థుల తో ప్రతిజ్ఞ చేయించారు.ఈ డాక్టర్ ఎస్ శ్రీనివాస్, డీ.పీ.యం.ఓ శ్రీను సూపర్ వైజర్ బి.ఏ.వర ప్రసాద్ ఉపాధ్యాయులు సుబ్రమణ్యం ప్రకాశం సీహెచ్ఓ శిరీష హెల్త్ అసిస్టెంట్ సుబ్బయ్య ఆరోగ్య కార్యకర్త లు యశోద, ఉమారాణి, ఆశా కార్యకర్తలు,బిందు, బాగ్యమ్మ, శివ జ్యోతి స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

# ఆడుదాం-ఆంధ్రలో సత్తాచాటిన శ్రీచైతన్య

**- విధ్యార్ధులను అభినందించిన కరస్పాండెంట్**

**వేంపల్లె మేజర్ న్యూస్:** నియోజకవర్గ స్థాయి ఆడుదాం-ఆంధ్ర క్రీడా పోటీల్లో స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. మంగళవారం పులివెందులలో జరిగిన ఖోఖో పోటీల్లో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నట్లు కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి తెలిపారు. అలాగే గెలుపొందిన విధ్యార్థులకు కరస్పాండెంట్ అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రోత్సాహ మెమోంటో, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బి.చైతన్ రెడ్డి, బి.చైతన్యరెడ్డి, పిఇటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# మట్టి, ఇసుక తవ్వేస్తున్నరయ్యా

**-గ్రామం లోని కొందరి చేతి వాటంతోనే....**

**-చూసి చూడనట్లు రెవెన్యూ,పోలీస్**

**-రాత్రి వేళల్లోనే ఈ తంతు..-మట్లి లోనే ఎక్కువగా...**



**వీరబల్లి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాలోని రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం మట్లి గ్రామంలో రోజు రాత్రి వేళల్లో ఇసుకతో పాటు మట్టి తవ్వేస్తున్నారయ్యా అంటూ ఆ గ్రామ ప్రజలు రైతులు వా పోతున్నారు. గ్రామంలోని కొందరు పెద్ద మనుషులు ట్రాక్టర్ మట్టికి రూ 200 రూపాయలు చేతివాటం తీసుకొని రెవెన్యూ పోలీస్ తో మాట్లాడుకుంటూ రాత్రివేళలోనే తోలుకోమని వారికి తెలిపినట్లు సమాచారం. దీంతో మట్టి,ఇసుకాసురులు ను కూడా రాత్రివేళలోనే ఎక్కువగా లోడ్ చేసుకొని తరలించుకుంటున్నట్లు తెలిసింది. ఇక అధికారుల పనితీరు చూస్తే రోజు రాత్రి వేళలో పోలీసుల బస్తీ కూడా ఉంటుంది అంతేకాకుండా ప్రతి గ్రామంలోనూ గ్రామ నౌకర్లు తో పాటు సచివాలయ సిబ్బంది ఉన్నారు, విఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు , కానీ ఎవరికి మట్టి ఇసుక పరిస్థితి పట్టడం లేదన్నట్టు గ్రామ ప్రజలు వాపోతున్నారు. తాముపై ఇసుక మట్టి ట్రాక్టర్లను నిలబెడితే తమపై దాడులు దిగు తారని అందుకోసమే తాము పట్టినట్టు ఉన్నామని కొందరు ప్రజలు చెబుతున్నారు. ఏది ఏమైనా ఇసుక మట్టి ఇలా తరలిపోతుంటే రాబోయే ఎండల కాలంలో తమ త్రాగునీటి పరిస్థితి ఏంటి అంటూ భూగర్భ జలాలు ఇప్పటికీ అడుగంటి పోయాయని ఇలాగే ఇసుకను ఎత్తినట్లయితే ఉన్న కాస్త త్రాగునీరు పోతుందని గ్రామంలోని ప్రజలు రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాకుండా చెరువుల్లో కూడా ఇలా గుంతలు పెట్టేస్తే చెరువు ఏమై పోవాలంటూ వాపోతున్నారు. అంతేకాకుండా వర్షాకాలంలో చెరువులో నీరు వచ్చినప్పుడు చెరువు సమీపంలోని ప్రజలు రైతులు చెరువులోకి వెళ్ళినప్పుడు లోతాటి గుంతలు ఏర్పడితే ప్రమాదాలకి ఇబ్బంది అవుతుందని అంతేకాకుండా మైన్స్ అధికారులు కూడా కాస్త పట్టించుకోని చెరువులో మట్టి తీసే వారిపై అదేవిధంగా ఇసుక ఎత్తే వారిపై చర్యలు తీసుకోవాలని మట్లి పంచాయతీ లోని గ్రామ ప్రజలు ప్రత్యేకంగా కోరుతున్నారు.

# మహిళల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**-నాలుగో విడత వైయస్సార్ ఆసరా సంబరాల్లో**

**-కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి..**



**వల్లూరు మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ప్రతి మహిళ అభివృద్ధి చెందాలన్నదే మన సీఎం జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం అని కమలాపురం శాసన సభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు, మండల పరిధిలోని గంగాయపల్లి ఏపీ మోడల్ స్కూల్ ఆవరణంలో నాలుగో విడత ఆసరా సంబరాల్లో భాగంగా ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జున రెడ్డి తో కలిసి ఆసరా మెగా చెక్కును మహిళ సంఘ సభ్యులకు అందించిన కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, అనంతరం సంఘ సభ్యులంతా కలిసి ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున రెడ్డికి, పూలమాలవేసి ఘనంగా సన్మానించారు, అలాగే సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సంఘ సభ్యులు, కేక్ కటింగ్ చేశారు, అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని మహిళలంతా అభివృద్ధి చెందాలని, ప్రతి మహిళ లక్షాధికారి కావాలన్నదే జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని తెలిపారు, మహిళలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో వైయస్సార్ ఆసరా ద్వారా రాష్ట్రంలోని సంఘ సభ్యులకు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింద న్నారు. వల్లూరు మండలంలో మహిళా సంఘాలకు మూడు విడతలుగా సంవత్సరం సంవత్సరం వైయస్సార్ ఆసరా ద్వారా మహిళలకూ ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు, అదేవిధంగా వైయస్సార్ ఆసరా సంబరాల్లో భాగంగా నాలుగో విడత




మండలంలోని 560 సంఘాలకు గాను, 5600 మంది మహిళలకు , 5,00,37,174 చెక్కును మహిళలకు అందించడం జరిగిందని తెలిపారు, దేశంలో ఎక్కడా లేని విధంగా నవరత్నాల పేరుతో మహిళలకు ఎన్నో విధాలుగా ఆర్థిక సహాయం అందిస్తున్నది ఏకైక ప్రభుత్వం వైసీపీ అన్నారు, దేశమంతా మన రాష్ట్రం వైపు చూసేలా మనం అభివృద్ధి బాటలో నడుస్తున్నామని తెలిపారు, మరొక్కసారి వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టి జగన్మోహన్ రెడ్డి సీఎం అయితే 40 ఏళ్లు ఆయనే సీఎంగా ఉంటారన్నారు. ఆయనకు వయసు ఉంది అభివృద్ధి చేసే ఆలోచనలు ఉన్నాయి. మరల వచ్చే ఎన్నికల్లో 175 కు 175 స్థానాల్లో అధికమైన మెజార్టీతో వైసిపి పార్టీని అధికారంలోకి తెచ్చుకొని సీఎం గా జగన్మోహన్ రెడ్డి అయితే మన రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు, ఎన్ని పార్టీలు కలిసి పోటీ చేసిన జగన్మోహన్ రెడ్డి ఎనకాల రాష్ట్ర ప్రజలు ఉన్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, స్టేట్ యూత్ జనరల్ సెక్రెటరీ ఇందిరెడ్డి శంకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివకుమార్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు గంగయ్య, అధికారులు మండల సిసిల్ ఆఫీసర్ బ్రహ్మయ్య, ఎంపీడీవో జయశ్రీ, ఈవోపీఆర్డి ప్రసాద్, ఏరియా కోఆర్డినేటర్ రఘునాథరెడ్డి, ఏపీఎం శైలజా దేవి, ఎస్తేరు రాణి, ఎంఈఓలు లీలమ్మ, విజయ రెడ్డిలు, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్, వెలుగు సీసీలు, ఆనిమేటర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుల కృషి మరువలేనిది

**-కడప టిడిపి మాజీ ఇంచార్జ్ విఎస్ అమీర్ బాబు**



**కడప బ్యూరో మేజర్ న్యూస్:** స్వతంత్రం కోసం మన దేశంలో ఎంతోమంది ప్రాణాలు అర్పించారని మన సుఖం వెనకాల స్వాతంత్ర సమరయోధుల కష్టం ఉందని జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళ వారం గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన కడప నియోజకవర్గం మాజీ టిడిపి ఇన్చార్జ్ విఎస్ అమీర్ బాబు, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు అలంకాన్ పల్లి లక్ష్మీరెడ్డిలు, అనంతరం వారు మాట్లాడుతూ మనం ఈరోజు సంతోషంగా గడుపుతున్నామంటే మన సంతోషం వెనకాల స్వాతంత్ర సమరయోధులు ప్రాణాలు ఎందరో అర్పించారు అని పేర్కొన్నారు, ప్రతి ఒక్కరిని మనం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు, జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు జింక శ్రీను, పాలకొండ గుడి మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి, 39 వ డివిజన్ సీనియర్ నాయకులు ఇలియాస్, రాష్ట్ర మైనార్టీ టీడీపీ ప్రధాన కార్యదర్శి నాసర అలీ రాయల్ కరిముల్లా, గంగిరెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం స్వాధీనం.

**పెద్దతిప్ప సముద్రం, మేజర్ న్యూస్:** కర్ణాటక మధ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎస్సై రవీంద్రబాబు తెలిపారు. పోలీసుల కథనం మేరకు సోమవారం రాత్రి పెద్దతిప్ప సముద్రం మండ లంలోని సంపతి కోట క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ములకల చెరువుకు మండలానికి చెందిన షేక్ సౌకత్, అహమ్మద్ సాహెబ్లు కారులో అక్రమంగా కర్ణాటక మధ్యాన్ని తరలిస్తూ పట్టు బడ్డారు. వీరి నుంచి రూ. 80,660 విలువైన 21 కేసుల కర్ణాటక మద్యం ప్యాకెట్లుతోపాటు కారును, స్వాధీనం చేసు కొని, నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్సై రవీంద్రబాబు తెలిపారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
బుధవారం
31 జనవరి 2024

## మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ రెండవ వైస్ చైర్మన్ హఫీజ్ , మరియు మున్సిపల్ నూతన కమిషనర్ జీవి రమణారెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా అజెండాలోని అంశాలను కౌన్సిల్ సమావేశానికి హాజరైన 33 మంది కౌన్సిలర్లకు అజెండాలో పొందుపరిచిన అంశాలను చదివి వినిపించి ఆమోదాన్ని తెలిపారు. అనంతరం మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వార్డులో అంగన్వాడి సెంటర్లకు ప్రతిరోజు కౌన్సిలర్ వెళ్లి అంగన్వాడి సెంటర్లను పర్యవేక్షించాలని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై వార్డు ప్రజలకు వివరించి వారి వద్దకే వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, జరుగుతుందని అంతేకాకుండా గడపగడప కార్యక్రమాలలో ప్రజల వద్ద నుండి వచ్చినటువంటి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచిస్తూ ,రాబోవు సార్వత్రిక ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కోడి రమణ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, మహేశ్వర్ రెడ్డి, విజయ నాయుడు, పురుషోత్తం డేనియల్, మూలి మహేశ్వర్ రెడ్డి, రంగనాయకులు, రాజశేఖర్, లక్ష్మీ భార్గవి, లక్ష్మీ ప్రసన్న గుల్జార్ బేగం, శ్యామల, రాజేశ్వరి, మరియు ఇతర కౌన్సిలర్లు కో ఆప్షన్ చంద్రమౌళి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నాచెల్లెళ్ల తగాదాలు రాష్ట్రానికి అవసరం లేదు



**నందలూరు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి, ముఖ్యమంత్రి జగన్ తగాదాలు రాష్ట్రానికి అవసరం లేదని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు ఎద్దేవా చేశారు. నందలూరు రైల్వే కేంద్రంలోని గ్రంథాలయం నందు మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కుటుంబ గొడవలను భారతీయ జనతా పార్టీ పై రుద్దే ప్రయత్నాలను మానుకోవాలని షర్మిలారెడ్డికి హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి చేసిన ద్రోహానికి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి బతికి వచ్చిన, ఆ పార్టీని కాపాడలేదని అన్నారు. జగన్ ఓటమి ఖరారు అయిందని ప్రకృతి చెప్పిందని ఆ విషయం ఈ మధ్య తిరుపతిలో జరిగిన విద్యా సదస్సులో ముఖ్యమంత్రి మాటల్లోనే స్పష్టమైందని అన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రకటించిన అభ్యర్థులు మిడిల్ డ్రాప్ చేస్తున్నారని అన్నారు. బిజెపి ప్రజాక్షేత్రంలో వేగవంతంగా దూసుకుపోతుందని, రాష్ట్ర నాయకురాలు పురందేశ్వరి నేతృత్వంలో త్వరలో పోరుయాత్ర చేబడదామని అన్నారు. అనంతరం శ్రీరామ్ ప్రజా వైద్యశాల వద్ద గాంధీ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట అసెంబ్లీ కో కన్వీనర్ డాక్టర్ అరిగె రాంప్రసాద్, రాష్ట్ర గిరిజన మోర్చా నాయకులు పోతురాజు మస్తానయ్య, బిజెపి నాయకులు కోడూరు ఆదినారాయణ, రమణ, విఠలాచార్య, శీను, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## నాటు తుపాకీ స్వాధీనం... నిందితుడు అరెస్ట్



**పెద్దమండ్యం, మేజర్ న్యూస్:** పెద్దమండ్యం మండలంలోని గుర్రంవాండ్లపల్లి పంచాయతీ నక్కలవారికోటలోకి చెందిన పులి గారి పుల్లప్ప కుమారుడు సుధాకర్ (25) ఎలాంటి అనుమతులు లేకుండా నాటు తుపాకీ ఇంట్లో ఉంచుకున్నట్లు సమాచారం అందడంతో మంగళవారం ములకలచెరువు సీఐ తమ్మిశెట్టి మధు మరియు పెద్దమండ్యం ఎస్సై రామాంజనేయుడు న్నాటు తుపాకిని స్వాధీనం నిందితుడు పై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు సీఐ తమ్మిశెట్టి మధు తెలిపారు.

## తెలుగుదేశంపార్టీలో పలువురి చేరిక

**మైదుకూరు మేజర్ న్యూస్:** బి మఠం మండలం రేకులకుంట పంచాయితీ లోని భాగాదిపల్లె,చేకటివారి పల్లె,ఆర్.గొల్లపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు వారి అనుచర వర్గం పుట్టా సుధాకర్ యాదవ్ గారి సమక్షంలో తెలుగుదేశంపార్టీ లో చేరిక మైదుకూరు నియోజక వర్గం బి.మఠం మండలం రేకుల కుంట పంచాయతీ లోని భాగాదిపల్లె, చీకటవారిపల్లే, ఆర్.గొల్లపల్లి గ్రామానికి చెందిన నల్లబాపిని చంద్ర ఒబుల నాయుడు,ప్రతాప్ నాయుడు,ఒబయ్య,మార్కాపురం వెంకటయ్య, గొల్లపల్లి ఒబయ్య వీరి తో పాటు తదితర వారి అనుచర వర్గం సుమారు 150 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీ లో జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి,సియం.సురేష్ నాయుడు ముఖ్యఅతిదిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో మోదుకూరు టిడిపి ఇన్ చార్జీ మరియు మాజీ టిటిడి చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగినది. ఈ సందర్భంగా కోరడమైనది గ్రామానికి రోడ్లు వేస్తానని తెలియచశారు. మండలం అధ్యక్షులు చేన్నుపల్లి సుబ్బారెడ్డి, జనసేన ఇన్ ఛార్జ్ పందిటి మల్హోత్రా,రామచంద్రనాయుడు, మాలే పాటి సుబ్బారావు, అన్నవరం సుధాకర్ రెడ్డి,పుట్టా ప్రభాకర్ యాదవ్,వివేకానంద రెడ్డి, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



## అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే రాచమల్లు





**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** వైసీపీ హయాంలో పారదర్శకంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం ప్రొద్దుటూరు పట్టణంలోని రామేశ్వరం, ఎంపిడివొ కార్యాలయం వద్ద వైఎస్ఆర్ ఆసరా 4వ విడత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వైఎస్ జగన్ బృహత్తర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఈయన పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. రెండు నెలల్లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు మళ్లీ సీఎం జగన్ ను గెలిపించుకుంటే పథకాలన్నీ అందుతాయన్నారు. రాష్ట్రంలోని అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన మాట నిలుపుకున్న సీఎం జగన్ మాత్రమే అని స్పష్టం చేశారు. సీఎం జగన్ పాలనలో డ్వాక్రా రుణాలు మాఫీ, అమ్మఒడి, రైతు భరోసా, చేయూత, చేదోడు, వసతి దీవేన, విద్యా దీవేన, పిం ఛన్ కానుక, కాపు నేసోతం, ఈబీసీ నేస్తం, పేదలందరికీ ఇళ్లు, పట్టాల పంపిణీ ప్రజల ఖాతాల్లోకి ఎలాంటి అవినీతి లేకుండా అందించారన్నారు. మంచి చేసిన వారికే ఓట్లు వేయాలని వివరించారు. అనంతరం వైస్ ఛైర్మన్ బంగారు రెడ్డి మాట్లాడుతూ గతంలో చంద్రబాబు డ్వాక్రా మహిళల రుణా లను మాఫీ చేస్తానని చెప్పి మోసం చేస్తే సీఎం జగన్ మాత్రం ఇచ్చిన మాట ప్రకారం 4 విడతల్లో రుణాలు మాఫీ చేశారన్నారు. అబద్ధపు హామీలతో ఓట్లు అడిగే టీడీపీ నాయకులను ప్రజలు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, 28వ వార్డ్ కౌన్సిలర్ పాతకోట మునివంశీధర్ రెడ్డి, 29వ వార్డు కౌన్సిలర్ మోతుకూరి జయలక్ష్మి, 30 వార్డు కౌన్సిలర్ మీగడ దీప్తి, 24 వార్డ్ కౌన్సిలర్ కమల్ భాష, కో–ఆప్షన్ సభ్యుడు మల్లికార్జున యాదవ్, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, పట్టణ అధ్యక్షురాలు కోనేటి సునంద, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున, మెప్మా పీడీ కెజీయా, వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాల్లు. నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గంజాయి స్వాధీనం... పోలీసుల అదుపులో స్మగ్లర్లు...??





**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలం మద్దినాయునిపల్లి పంచాయతీలోని సంద్రడివిలో ములకల చెరువు పోలీసులు మంగళవారం 80 కేజల గంజాయి బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం మధ్యాహ్నం సంద్రడవిలో గంజాయి బస్తాలను ఓ కారులో లోడ్ చేస్తుండగా, పక్కనే పొలం పనులు చేసుకుంటున్న రైతులు, పశువుల కాపర్లు వారి వద్దకు వెళ్లి కారులో బస్తాలు ఏమి వేస్తున్నారని నిలదీశారు. దీంతో గంజాయి బస్తాలను అక్కడే వదిలి కారులో స్మగ్లర్లు పారిపోయారు. రైతులు జరిగిన విషయాన్ని మలకలచెరువు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసుల్ను హుటాహుటిన సంద్రడవి ప్రాంతానికి వెళ్లి గంజాయి బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. స్మగ్లర్ల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే కొంతమంది స్మగ్లర్లు పోలీసులకు దొరికినట్లు సమాచారం...? మరికొంతమంది స్మగ్లర్ల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే తంబళ్లపల్లి నియోజకవర్గంలోని బి.కొత్తకోట పిటిఎం, ములకలచెరువు మండలాలలో ఎక్కువగా గంజాయి స్మగ్లింగ్ కార్యకలాపాలు జరుగుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా సంద్రడవి ప్రాంతంలో రాత్రి వేళల్లో కార్లు సంచారం ఉందని, సంద్రడవి చుట్టుపక్కల గ్రామస్తులు చెబుతున్నారు. స్మగ్లర్లు కోసం సర్కిల్ పరిధిలోని సీఐ తమ్మిశెట్టి మధు, ఎస్సైలు గాయత్రి, రవీంద్ర, లోకేష్ రెడ్డి, రామాంజనేయుడు మరియు సిబ్బంది ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

**-ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి**

**-వైసీపీ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి**





**దువ్వూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతే ధ్యేయంగా పెట్టుకొని సిఎం జగన్ మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని మైదుకూరు శాసనసభ్యులు శెట్టి పల్లె రఘురామిరెడ్డి, మైదుకూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త, ఎమ్మెల్యే తనయుడు ఎస్. నాగిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపేలురెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన దువ్వూరు లోని వి.వి.స్వామి కళ్యాణ మండపంలో వైఎస్సార్ ఆసరా నాలుగవ విడత చెక్కులను డ్వాక్రా సభ్యులకు వారు పంపిణీచేశారు. ముందుగా దువ్వూరులోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శెట్టిపల్లె రఘురామిరెడ్డి,శెట్టి పల్లె నాగిరెడ్డి ,ఇరగంరెడ్డి తిరుపేలురెడ్డి లు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ గా నాలుగు విడతల్లో వారి బ్యాంకు రుణాలు తీర్చడం జరిగిందని వారు అన్నారు. అలాగే ప్రతి కుటుంబానికి చెప్పినవిధంగా నవరత్నాలతో పాటు చేయూత, కాపునేస్తం,ఈబిసీ రుణాలను సకాలంలో చెల్లిం చడం జరిగిందని వారు వివరించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు అలివిగాని హామీలు ఇచ్చి, వాటిని సకాలంలో అందివ్వక పోవడం వల్ల ఆయన అభాసుపాలు అయ్యారని వారు ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ఎన్నికలు రాబోతున్నాయని మరో మారు చంద్రబాబు నాయుడు ప్రజల వద్దకు వస్తున్నారన్నారు. చంద్రబాబు ఏవో మాయ మా టలు చెప్పి ఓట్లు వేయించుకోనే ప్రయత్నం చేస్తారని,టీడీపీ నేతల మాటలకు తలొగ్గ వద్దన్నారు. అలివి కాని హామీలతో పాటు ఎన్నో చెపుతారు. ఆ మాటలు విని మోసపోవద్దనివారు పేర్కొ న్నారు. ఎన్నో పథకాలను అమలు చేసి ప్రజల వద్దకే పరిపాలనను తీసుకువచ్చిన సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మరో సారి మనమందరం ఓట్లు వేసి గెలిపించుకుందామని వారు పిలుపునిచ్చారు. మండలంలో నాలుగు విడతల్లో 881 స్వయంసహాయ సంఘాల, డ్వాక్రా మహిళలకు 24 కోట్ల32లక్షలరూపాయలు రుణమాఫీ చేసి ఆ డబ్బులను సకాలంలో చెల్లించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దక్కుతుందన్నారు. అలాగే ఎన్నో పథకాలను తీసుకవచ్చి మహిళలను ఆదుకోవడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, సచివాలయాల మండల కన్వీనర్ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి చైర్మన్ కానాల ఓబుల కొండారెడ్డి, సర్పంచ్ దండు చేన్నరాయుడు, మండల వైకాపా అధ్యక్షులు చిరాకి మహబూబ్ బాషా, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ లావణ్య, ఎంపిడిఓ అన్నపురెడ్డి జగదీశ్వర రెడ్డి, ఈవోపిఆర్డీ శివ ప్రసాద్, వెలుగు ఎపిఎం శ్రీధర్, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైకాపా నాయకులు,వెలుగు సిసిలు, ఆనిమేటర్లు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జాస్ ప్రోగ్రామ్‌ను పరిశీలించిన జిల్లా మలేరియా అధికారిణి పి.మనోరమ



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** చాపాడు మండలంలోనీ బద్రిపల్లె సచివాలయం పరిధిలో, బద్రిపల్లె యంపి యుపి పాఠశాలలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రామ్ ను జిల్లా మలేరియా అధికారిణి పి. మనోరమ చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ రాజేష్ కుమార్ డాక్టర్ కావ్య మాధురి ఆధ్వర్యంలోప్రోగ్రామ్‌నుపరిశీలించిప్రోగ్రామ్ సిబ్బ ందికిసూచ నలు, సలహాలు ఇచ్చి,స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రతాప్ రెడ్డి, శ్రీధర్ రెడ్డినీ రోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా అధికారి వెంట అసిస్టెంట్ మలేరియా అధికారి జి.వెంకటరెడ్డి పాల్గొన్నారు.

**స్పర్శ కుష్ఠు వ్యాధి అవగాహన కార్యక్రమం :** చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "వివక్షతను ముగిద్దాం - గౌరవాన్ని స్వాగతిద్దాం " అనే నినాదంతో ఈ నెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి నెల 13వ తేదీ వరకు పక్షోత్సవాలు జరుగుతా యని చాపాడు వైద్యాధికారులు డాక్టర్ రాజేష్ కుమార్, డాక్టర్ కావ్య మాధురి లు తెలియ జేశారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారిణి మనోరమ మాట్లాడుతూ స్పర్శ కుష్ఠు వ్యాధి లక్షణాలు, శరీరంపై స్పర్శ లేని మచ్చలు, చర్మంపై రంగు మారిన మచ్చలు /పొడలు, లావుగా మారిన లేక నొప్పితో కూడిన నరములు, కాళ్ళు, చేతుల కండరాలలో బలహీనత, నొప్పిగా అనిపించని పుండ్లు చేతులలో, కాళ్ళలో ఉండడం, కళ్ళు పూర్తిగా మూసుకోలేక పోవడం, చర్మంపై బుడిపెలు ఉండడం లాంటి లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకొని, పరీక్ష చికిత్స( యండిటి ) మందులు అన్ని ప్రభుత్వ ఆసు పత్రులలో ఉచితంగా లభిస్తుందని ఆమె ప్రజలకు తెలియజేశారు.

**మహాత్మునికి ఘన నివాళులు :** మహాత్మా గాంధీ వర్ధంతి జనవరి 30 వ తేదీ సందర్భంగా చాపాడు మండలంలో బద్రిపల్లె సచివాలయంలో చాపాడు మండలాధ్యక్షుడు తెలీదాల లక్ష్మయ్య, మండల అభివృద్ధిఅధికారిశ్రీధర్ నాయుడు, జిల్లా మలేరియా అధికారి మనోరమ,డాక్టర్ రాజేష్ కుమార్, డాక్టర్ కావ్య మాధురి వైద్య సిబ్బంది ఘనంగా పూల మాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బద్రిపల్లె సర్పంచ్ భర్త గుత్తి నారాయణ,సిహెచ్ ఓ మహాదేవయాదవ్, ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య, ఆశ నోడల్ పర్సన్ సుకన్య, సూపర్ వైజర్ సరస్వతి, హెల్త్ అసిస్టెంట్స్ భాస్కర్, రమేష్, నారాయణరెడ్డి, సచివాలయం సెక్రటరీ సురేష్ కుమార్ రెడ్డి, యం ఎల్ హెచ్ పి లు, ఏయన్ యం లు,సచివాలయం సిబ్బంది ఆశా కార్యకర్తలు,పాల్గొన్నారు.



# డాక్టర్ ప్రమోద సామాజిక సేవలు అభినందనీయం

## డా.ప్రమోదను సన్మానించిన స్వచ్ఛంద సంస్థలు..



**కడప మేజర్ న్యూస్ :** మాతృశ్రీ ఐ.వి.ఎఫ్ క్లినిక్ ఫౌండర్, ప్రముఖ గైనిక్, ల్యాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ వై.ప్రమోద సామాజిక స్పృహ కలిగిన వైద్యులు అని పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పేర్కొన్నారు. మంగళవారం సురక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఉచిత సంతాన సాఫల్య శిబిరం సందర్భంగా డా. ప్రమోద ను వారు అభినందించారు. పూల బొకేను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మీకోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పి.విష్ణు మాట్లాడుతూ ప్రతి మంగళవారం సామాజిక సేవా దృక్పథంతో ఉచిత సంతానసాఫల్యవైద్యశిబిరాన్ని నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. స్త్రీ శక్తి సంస్థ అధ్యక్షురాలు సరస్వతి మాట్లాడుతూ యోగి వేమన విశ్వ విద్యాలయం పాలకమండలి ఎగ్జిక్యూటివ్ మెంబర్ గాను డాక్టర్ ప్రమోద విశేష సేవలు అందిసున్నారని తెలిపారు. సఖి ఫౌండేషన్ అధ్యక్షురాలు రహమతున్నీసా మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ద్వారా ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారని డాక్టర్ ను అభినందించారు. తనను సత్కరించి వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులకు డాక్టర్ ప్రమోద ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిమవర్షిని ఫౌండేషన్ ఛైర్మన్ జి.రవి,బాసట స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కె.ఈశ్వరయ్య, నారాయణ సేవా ట్రస్ట్ ప్రెసిడెంట్ సాయి కిరణ్, మీకోసం సంస్థ వాలంటీర్ శ్రీకాంత్, పవర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బాల గురవయ్య, సఖి ఫౌండేషన్ మెంబర్ శారద పాల్గొన్నారు.

# తైక్వాండో విద్యార్థుల ప్రతిభ నేషనల్ తైక్వాండో ఛాంపియన్షిప్

## మాస్టర్ గంగాధర్,కోచ్ దినేష్ - యువ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ పిల్లల ప్రతిభ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** విద్యార్థులను అభినందించినమాస్టర్ గంగాధర్,కోచ్ దినేష్ఆరవ వైఫ కప్పునేషనల్ తైక్వాండో ఛాంపియన్షిప్ వారి ఆధ్వర్యంలో 27 28వ తారీకులలో బెంగళూరులో వైఫ కప్పు వారు సిక్స్ నేషనల్ తైక్వాండో ఛాంపియన్షిప్ ఈ పోటీలకు పులివెందులయువ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ట్యాక్వాండో క్లబ్ మాస్టర్ మాస్టర్ గంగాధర్ కోచ్ దినేష్ ఆధ్వర్యంలో క్రీడాకారులను తీసుకువెళ్లడం జరిగింది. ఈ పోటీలలో అండర్ 30 కేజీ విభాగంలో అండర్ 40 కేజీ విభాగంలో పాల్గొన్నారు. ఈ పోటీలలో మందిగాను 11 బంగారు పథకాలు అలాగే ఏడు వెండి బతకాలు అలాగే మూడు కంస పథకాలు సాధించారు. ఈ సందర్భంగా మాస్టర్ గంగాధర్ మాట్లాడుతూ యువ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ అకాడమీ ద్వారా పిల్లలకు ధైర్య సాహసాల నేర్పిస్తూ తనను తాను రక్షించుకోవడానికి, రక్షించడానికి కరాటే ఎంతో ముఖ్యమని టైక్వాండో కరాటే ద్వారా పిల్లల్లో ఆత్మవిశ్వాసం తినిపొందించి నైపుణ్యంతో ఎప్పుడు యాక్టివ్‌గా ఉంటారని తెలిపారు. అలాగే క్రీడాకారుల తల్లిదండ్రులకు కూడా ధన్యవాదాలు తెలిపారు.ప్రస్తుత కాలాన్ని బట్టి మహిళలకు ఈ టైక్వాండో మాస్టలార్ట్స్ నేర్చుకోవడం చాలా గొప్పదని వారన్నారు.

# వైయస్సార్ ఆసరా పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు భరోసా.. మహిళ సాధికారతే ధ్యేయం



**కలసపాడు మేజర్ న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీబద్వేల్ మండలంకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైయస్సార్ ఆసరా 4వ విడత కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డిసిగోవింద్ రెడ్డి ,బద్వేల్ శాసన సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ సుధా , పాల్గొని పొదుపు మహిళల అక్క చెల్లెమ్మలకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.నాడు చంద్రబాబుకి నేడు జగనన్న మధ్య తేడా గమనించాలని చెబుతూ, రానున్నఎన్నికల్లోమహిళలు అందరు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలిచి మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలోప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి, చైర్మన్ గురు మెహన్, మున్సిపల్ చైర్మన్ రాజగో పాల్‌రెడ్డి మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రమణారెడ్డి , మార్కెట్ యార్డు చైర్మన్ లక్ష్మీదేవి , మార్కెట్ యార్డు వైజ్ చైర్మెన్ సుబ్బారెడ్డి , మున్సిపల్ వైజ్ చైర్మెన్ గోపాల్ స్వామి , వైజ్ చైర్మెన్ సాయి , జెడ్పిటీసి పోలిరెడ్డి బ్రదర్స్ మండల కన్వీనర్ మల్లేశ్వర రెడ్డి ఎంపిపి బోడపాడు రామసుబ్బారెడ్డి రమణమ్మ మల్లేశ్వర రెడ్డి,స్వేఛ్ఛఆంధ్రప్రదేశ్‌కార్పొరేట్ డైరెక్టర్ కేశవరెడ్డి మున్సిపల్ కన్వీనర్ యార్థరెడ్డి , పుత్తా శ్రీరాములు ,శ్రీనివాస్ ఎంపిటీసి లు సర్పంచ్ లు కౌన్సిలర్స్‌లు వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పొద్దుపు సంఘాలు మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు..



# అధికారుల నిర్లక్ష్యంతో తప్పని తిప్పలు

- సిఎం ఇలాకాలో అధ్వానంగా రోడ్లు, డ్రైనేజీ పనులు
- ఒకవైపు దుమ్ము ధూళి, మరోవైపు డ్రైనేజీ నీరు
- ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్న మౌనం వహిస్తున్న అధికార యంత్రాంగం
- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** అధికారుల నిర్లక్ష్యంతో మండలంలోని ప్రజలతో పాటు పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులు తప్పని పరిస్థితి నెలకొందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ విమర్శించారు. మంగళవారం ఆయన బిజెపి నేతలతో కలిసి రోడ్లు, డ్రైనేజీ పనులను పరిశీలించారు. అలాగే రోడ్లపై డ్రైనేజీ నీరు ప్రవహిస్తూండంతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ దాదాపు రూ.56 కోట్లు రోడ్ల విస్తరణ, రూ. 96 కోట్లతోఅండర్ డ్రెనేజీ వ్యవస్థ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. అయితే అధికారుల నిర్లక్ష్యం కారణంగా పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు.అలాగేఒకప్రణాళికలేకుండా పనులు చేపట్టారని, దీంతో ప్రయాణికులు,వాహనదారులు,దుకాణదారులుతీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా అధికార పార్టీ నేతలు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలుసుష్మా,చంద్ర,మహేష్ రెడ్డి, గంగాధర్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట పట్టణ ఎస్ఐగా వెంకటేశ్వర్లు



**రాజంపేట, ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాజంపేట పట్టణ ఎస్ ఐగా ఏ వెంకటేశ్వర్లు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై ఎన్నికల బదిలీలలో భాగంగా రైల్వే కోడూరునుండిబదిలీ పై రాజంపేటకు వచ్చారుగతంలో ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు లోపనిచేశారు.నూతనంగాబాధ్యతలు చేపట్టిన ఎస్ఐ వెంకటేశ్వర్లకు రాజంపేట పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు.

# రాష్ట్రస్థాయి స్కిప్పింగ్ పోటీల్లో మైదుకూరు విద్యార్థులకు పతకాలు

**మైదుకూరు మేజర్ న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఈనెల 28, 29 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి ' స్కిప్ రోపింగ్' పోటీలలో మైదుకూరు లోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాల పదవ తరగతి విద్యార్థులు ప్రతిభ కనపరిచి పతకాలను, ప్రశంసాపత్రాలను సాధించారు. పంథొమ్మిదేళ్లలోపు వయసున్న బాలుర విభాగంలోఎస్. మహమ్మద్ బాషా, ఎస్. ఆరిఫ్, హరీశ్వర్ అనే విద్యార్థులు పతకాలను సాధించారు. అలాగే 17, 14 ఏళ్ల విభాగాల్లో పృధ్విరాజ్,సి.లతీఫ్,సోహెల్,రీహాన్‌అనేవిద్యార్థులు కూడా ప్రశంసా పత్రాలను పొందారు. కాగా రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ చూపేందుకు శిక్షణను ఇచ్చిన పాఠశాలవ్యాయామఉపాధ్యాయినులువి.చంద్రావతి,వినోనియా రాణి లను, ప్రతిభకనబరచినవిద్యార్థులనుపాఠశాలప్రధానోపాధ్యాయురాలుఎం. రమా దేవి,పాఠశాలఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు ఈ సందర్భంగా అభినందించారు.



## జాతిపితకు ఘన నివాళులర్పించిన బత్యాల



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు మంగళవారం నాడు రాజంపేట పట్టణంలోని అమ్మవారి శాల వీధిలో ఉన్న శ్రీ మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసా వాదంతో ఎంతటి కఠిన లక్ష్యాన్ని చేదించవచ్చని నిరూపించి బ్రిటిష్ వారి చెర నుండి అఖండ భారతావనికి విముక్తి కలిగించినటువంటి వ్యక్తి ప్రపంచానికి నూతన పోరాట ఒరవడిని నేర్పిన మహోన్నతమైన వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని ఆయన స్వాతంత్రం కోసం పోరాడిన సేవల గురించి కొనియాడారు.లిఅలాగే సూర్యచంద్రాదులు ఉన్నంతవరకు మహాత్మా గాంధీ పేరు చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతుందని అన్నారు..ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వరరావు ఇంకా తెలుగుదేశం జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేషనల్ మద్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఎర్ర బ్యాడ్జీలతో నిరసన



ఎర్ర బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్‌అధ్వర్యంలోవిశాఖపట్నండిపిటివోనియంతృత్వ,అప్రజాస్వామిక పోకడలకు, కక్ష సాధింపు చర్యలకు వ్యతిరేకంగ ఎన్ఎంయు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రెండు రోజుల నిరసనలో భాగంగా రెండవ రోజు మంగళ వారం జమ్మలమడుగు డిపో నందు ఉదయం డ్యూటీ నుండి ఎర్రబ్యాడ్జి లు ధరించి విధులకు హాజరైనారు. అనంతరం టీ విరామ సమ యమందు గేట్ ధర్నానునిర్వహించారు.డిపోలోజరిగిన"ధర్నా"కార్యక్రమములో అప్రజాస్వామి కంగా,నియంతృత్వ వైఖిరి అవలంబిస్తున్న విశాఖపట్నం డిపిటిఒపై చర్యలు తీసుకోవాలనిఅందరు ముక్తకంఠంతో నినదించారు.ఈ ధర్నా కార్యక్రమంలో డిపో కమిటీ గ్యారేజీ కమిటీ ఉద్యోగస్తులు పాల్గొని విజయవంతం చేశారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డులో మహాత్మా గాంధీ వర్ధంతి

### మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప

**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందులలోనివ్యవసాయ మార్కెట్ యార్డులో జాతిపిత, మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోటూరు చిన్నప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్పమాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో తన ప్రాణాలను ఫణంగా పెట్టి భారతదేశ ఖ్యాతిని పెంపొందించారని అన్ని కులాలు,మతాలు ఒకటేనని చాటిచెప్పి మహనీయ డయ్యారని కొనియాడారు.అటువంటి మహనీయుని ఆశయ స్ఫూర్తితో గ్రామ సచివాలయ వ్యవస్థను రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చారని దీని ద్వారా అన్ని వర్గాలకు పారదర్శక పాలన అందుతుంది అని అన్నారు.కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, చిని వ్యాపారస్తులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది, పాల్గొన్నారు



## రైల్వే కోడూరులో గాంధీజీకి నివాళులర్పించిన బిజెపి నాయకులు

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు పట్టణంలోని టోల్ గేట్ వద్ద ఉన్న మహాత్మా గాంధీజీ విగ్రహానికి ఆయన వర్ధంతిని పురష్కరించుకుని, మంగళవారం గాంధీజి విగ్రహానికి భారతీయ జనతా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు వాకచర్ల సుబ్బారావు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ వారితో స్వాతంత్ర్య కోసం పాటు పడిన, ప్రముఖ పాత్ర పోషించిన వారిలో ప్రథముడని అభివర్ణించారు.క్విట్ ఇండియా ఉద్యమంలో ప్రముఖులుఅని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు వాక్చర్ల సుబ్బారావు తో పాటు పార్టీ నాయకులు రమణ, సాయిఆచారి, శివరాజు, ఆడిటర్ బాలాజీ,అశోక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కార్యవర్గం

### - అధ్యక్షునిగా బల్లారపు రామాంజనేయులు





**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఏఐటియూసి అనుబంధమైన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం అయ్యాయి. మంగళవారం కడపలోని కేంద్ర కార్యాలయంలో ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షుడిగా బల్లారపు రామాంజనేయులు, ఉపాధ్యక్షుడిగా చల్లాబాలాజీ,కోశాధికారిగానాగేశ్వరరావుఏకగ్రీవంగాఎన్నికయ్యారు. వీరం దరూవేంపల్లెకుచెందినవారుకావడంవిశేషం.అనంతరం వారు మాట్లా డుతూ జిల్లాలోనిభవననిర్మాణకార్మికుల సమస్యలపై సమిష్టిగా పోరాడాల్సిన అవసరం ఉందని, పెండింగ్ క్లెయిమ్స్ వచ్చేవరకు పోరాటం చేస్తామన్నారు. అలాగే భవననిర్మాణకార్మికసంఘంకార్యవర్గ కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలింగన్న,బుజ్జి,శ్రీను,మల్లికార్జున,బాలగంగులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీలు తమ హక్కులను గురించి తెలుసుకోవాలి

### - తహశీల్దార్ ధనుంజయులు



**పీలేరు మేజర్‌న్యూస్ :** సివిల్ రైట్స్ డే ఆగ్రహారం పంచాయతీ అరేంవారిపల్లి ఎస్టీ కాలనీ నందు తహసీల్దార్ ధనుంజయులు అధ్యక్షతన మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ ఇంటి నిర్మాణాలు పూర్తి చేసిన తర్వాత పట్టా లు మంజూరు చేస్తామని గ్రామ వీఆర్వో ,హౌసింగ్ అధికారులు కాలనీ వాసులకు చెప్పడంతో ఏడుగురు కాలనీవాసులు ఇంటి నిర్మాణ పనులు చేపట్టి ఇంటి నిర్మాణ పనులు పూర్తి కావస్తున్న ఇంతవరకు సంబంధిత అధికారులు పట్టాలు మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. అదేవిధంగా ఈ కాలనీ నందు రెండు వీధులకు కరెంట్ లైను లేక కటిక చీకటిలో ప్రజలు జీవిస్తున్నారని, నీటి సమస్య ఎక్కువగా ఉందని సంబంధిత అధికారులు ఈ కాలనీకి ప్రత్యేకంగా బోరు వేసి ,సింటెక్ ట్యాంకు ఏర్పాటు చేయా లని కోరారు. హౌసింగ్ అధికారులు ఇంటి నిర్మాణ లు పూర్తయిన బిల్లులు పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ కాలనీలో ఒక వీధికి పూర్తిగా రోడ్డు వేయకుండా, ఇంకొక వీధిలో వీధికి సగభాగం వరకు రోడ్డు వేసి మిగతా భాగం ఎందుకు వెయ్యలేదని సంబంధిత అధికారులపై ఈయన మండిపడ్డారు . కాలనీవాసులు ఎవరైనా మరణిస్తే చెరువు గడ్డన వేసి కార్యక్రమాలు చేస్తున్నారని కావున స్మశానాన్ని వాటిక కు స్థలాన్ని చూపించాలని సంబంధిత అధికారుల కోరారు. రాష్ట్ర గిరిజన సమైక్య నాయకులు కిల్లా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ పంచాయతీలో ఎస్టీ కాలనీ ఉందా అని ఎవరు గుర్తించడం లేదని, ఎవరికి తెలియదని కావున కాలనీకి చెంచులక్ష్మి కాలనీ గా నామకరణం చేయాలని, ఇండ్లు లేని వారికి ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో మురళీమోహన్ రెడ్డి, ఎంఈఓ లోకేశ్వర్ రెడ్డి, ఎస్ఐ రమణ, ఏపీవో మహేశ్వర్, ఏవో రమాదేవి, ఎంపీటీసీ అమరనాథ్ రెడ్డి, అధికార యంత్రాంగం, బాస్ నాయకులు ఎర్రబెల్లి మల్లికార్జున, ఎమ్మార్పీఎస్ నాయకులు గండికోటవెంకటేష్, జాస్ నాయకులు మల్లికార్జున, సురేంద్ర, మాల మహానాడు నాయకులు దంపెట్ల ఆనంద, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జమ్మలమడుగు టు వేపరాల సిమెంట్ రోడ్డు ప్రారంభం

### ప్రజల సౌకర్యార్థం కోసమే ఈ రోడ్డు - ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ సుధీర్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం మండలం లోని వేపరాల టు జమ్మలమడుగు ప్రజల సౌకర్యార్థం కోసం ఏర్పాటు చేయడం జరిగిం దని మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి తనయుడు చది పి రాళ్ల సుధీర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పెన్నా నది పై గతం లో నిర్మించిన సీసీ రోడ్ వరదల సమయంలో పూర్తి స్థాయిలో దెబ్బతినడం తో మైలవరం మండల చుట్టు ప్రక్కల గ్రామాల నుండి జమ్మలమడుగు రాకపోకలు నిలిచిపోవడం జరిగింది. మాజీ మంత్రి ఎపి బిజెపి ఉపాధ్యక్షులు చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి సొంత నిధులతో వేపరాల టు జమ్మలమడుగు రోడ్ మరమ్మతులు గత ఐదు రోజులుగా ప్రారంభించిన పనులు ఈనాటికీ చేపట్టి నేటితో పూర్తి కావడంతో ఆయన తనయుడు జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ ఛైర్మెన్ చదిపిరాళ్ల సుధీర్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, బిజెపి కార్యకర్తలు, బిజెపి పార్టీ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సచివాలయ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

### - హాజరైన మునిసిపల్ చైర్ పర్సన్ వి.మానూజా రెడ్డి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** గ్రామ,వార్డ్ సచివాల యం ఉద్యోగుల సంఘం గ్రామ,వార్డ్ సచివాల యం ఎంప్లాయిస్ సమాఖ్య నూతన క్యాలెండర్ - 2024ను మంగళవారం మున్సిపల్ ఛైర్ పర్సన్ మనూజా రెడ్డి వైస్ ఛైర్మెన్లు జింకా వెంకటాచల పతి,నూర్ ఆజం మరియు మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి,ప్రజలకు వారధిగా పనిచేస్తున్న సచివాలయం ఉద్యోగులు సమస్యలు పరిష్కరిం చడంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటాదని తెలిపారు.సచివాలయ సిబ్బంది ప్రజా సమస్యలు తీర్చడానికి నిరంతరం కృషి చేస్తున్నారని,కావున సచివాలయ ఉద్యోగులకు అభినం దనలు తెలియ జేస్తున్నామన్నారు.అదేవిధంగా ఉద్యోగులు సంఘం యొక్క నూతన క్యాలెండర్ ఆవి ష్కరించడం సంతోషంగా వుందని తెలిపారు. రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చిఒకేసారి 1.30 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిం చిన ముఖ్య మంత్రి జగన్మో హన్ రెడ్డికి సచి వాలయ ఉద్యోగులు రుణపడి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బీఏ ఖాజా,సరిత బాల గంగాధర్ రెడ్డి,శ్రీనివాసులు, రజిని నరేంద్ర,సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుడి నాగరాజు,అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు సీపీ వినోద్ కుమార్ నాయుకులు విజయ్ కుమార్ రెడ్డి,నందిని, అభిషేక్, సతీష్, ఆనంద్,హరి,రవి నాయక్,రవిశ్రీకాంత్‌తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# స్పర్శ కుష్టు వ్యాధిపై అవగాహన

## – ప్రభుత్వ వైద్యాధికారులు సురేష్ బాబు, వికసిత, హేమలత

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జాతీయ కుష్టి నిర్మూలన కార్యక్రమం – స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమమును ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించడం జరిగిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ వికసిత ,డాక్టర్ హేమలత లు పేర్కొన్నారు. మంగళవారం దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గాంధీ మహాత్ముని చిత్ర పటా నికి పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి నిర్వ హించారు.కార్యక్రమాన్ని డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ పి. వికసిత, డాక్టర్ పి. హేమలత లు హాజరై మాట్లాడుతూ జనవరి 30 నుండి ఫిబ్రవరి 13వ తారీకు వరకు ఈస్పర్శవ్యాధిఅవగాహనకార్యక్రమం అన్ని సచి వాలయంల పరిధిలోని గ్రామాల యందు ఆశా కార్యకర్తలచే ఆరోగ్య కార్యకర్తలచే ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించబడు తుంది. కుష్టు వ్యాధి సులభంగా గుర్తించవచ్చు మరియు దీనిని చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చు, మన జిల్లాలో ఉన్న అన్ని కుష్టి వ్యాధి కేసులను ప్రారంభ దశలోనే కనుగొనుటకు పూర్తిగా కృషి చేస్తాము, మేము కుస్టువ్యాధిగ్రస్తులపట్ల సమాజంలో ఉన్న వివక్షతను ముగిద్దాం – గౌరవాన్ని స్వాగతిస్తం,వారిపట్ల వున్న చిన్నచూపును తొలగించి వారిని ప్రధాన జన జీవన స్రవంతిలోకి తీసుకురావడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయుచున్నాము అని తెలియజేస్తున్నాము, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అప్తాలామిక్ ఆఫీసర్ జి. చంద్రమౌళి, మల్టి పర్పస్ హెల్త్ ఎక్షంటేన్షన్ ఆఫీసర్ రాజగోపాల్, సూపెర్వైసోర్స్ శాంతకుమారి, సువర్ణ, ఏఎన్ఎంలు, ఆశ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం






**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలం లొని కోమ న్నోతల గ్రామం లో మంగళ వారం హై స్కూల్ ఆవరణంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. కోమన్నోతల, తాతిరెడ్డిపల్లి, ఎగువపల్లి, చెర్లో పల్లి, గ్రామాల నుంచి వైద్యం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఎంపీడీవో సురేందర్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం ప్రతి పేద వాడికి వైద్యం అందేలా చూడాలని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశ యాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీరాజారవిశంకర్‌రాజు,సచివాలయసిబ్బంది,ఆరోగ్య సిబ్బంది, డాక్టర్లు, వాలంటరీలు, సచివాలయ కన్వీనర్లు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

# డిగ్రీలో సింగిల్ మేజర్ సిస్టంపై విద్యార్థులకు అవగాహన



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** స్థానిక బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన అధ్యాపకులు,ప్రభుత్వ అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మలిగి రాఘవరెడ్డి నేతృత్వంలో మదనపల్లె డివిజన్ పరిధిలో గల జూనియర్ కళాశాలలు సందర్శిస్తూ నూతన జాతీయ విద్యా విధానం-2020లో భాగంగా డిగ్రీలో వచ్చిన సింగిల్ మేజర్ సిస్టంపై అవగాహన కల్పిస్తున్నారు.అందులో భాగంగా మంగళవారం కలకడ ప్రభుత్వ జూనియర్ కళాశాల,కలికిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల, వాయల్పాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని సీనియర్ ఇంటర్ విద్యార్థులను కలుసు కొని సింగిల్ మేజర్ సిస్టంపై అవగాహన కల్పించారు. అలాగే మదనపల్లిలోనే బీటి కాలేజీ ప్రశస్తిని వివరించి చెప్పి అక్కడ ఉన్న సౌకర్యాలను తెలియ జేసి విద్యార్థుల బి.టి.కళాశాలలో ప్రవేశాలు పొంది తమ బంగారు భవిష్యత్తుకుబాటలువేసుకోవాలనిపిలుపు నిచ్చారు. కలకడ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమణ ,కలికిరిజూనియర్‌కళాశాల ప్రిన్సిపాల్ ఎం. స్వరూ ప,అక్కడి అధ్యాపకులు డాక్టర్ ప్రతాప్ కుమార్ రెడ్డి,రమణ,వాయల్పాడు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి ఉమా అమరేశ్వరి బీటీ కాలేజీ అధ్యాపకులనుతమవిద్యార్థులకుపరిచయం చేసి, బి.టికాలేజీతోపాటుప్రభుత్వడిగ్రీ కాలేజీల ప్రాధాన్య తనువిద్యార్థులకుతెలియ జేశారు.ఈ కార్యక్ర మంలో రాఘవరెడ్డితో పాటు బీటీ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ దేరంగుల శ్రీనివాసులు ఉన్నారు.

# ఆర్థిక సహాయం



**పుల్లంపేట మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం తిప్పయాపల్లి గ్రామంలో పక్షవాతంతో బాధపడుతున్న దండూ రమేష్ రెడ్డి,కొండలక్కగారి సక్కమ్మ కంటి చూపు చికిత్స కోసం మీకు ఏ కష్టం వచ్చినా నేను ఉన్న అని భరోసా ఇచ్చి చెక్ ద్వార దండూ రమేష్ రెడ్డి 30,000 అలాగే కొండలక్కగ్గారి సక్కమ్మకి 15000 ఆర్థిక సహాయం అదిచేసిన ముక్కా రుపానందరెడ్డి ఫౌండే షన్ అధినేత ముక్కా రుపానంద రెడ్డి తనయాడు ముక్కా సాయి వికాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి. వెంకటరమణారెడ్డి. సుబ్బారెడ్డి. మల్లికార్జున్ రెడ్డి. ప్రతాప్ రెడ్డి సర్పంచ్. సాయి రెడ్డి, సంతోష్ రెడ్డి, చరణ్ రెడ్డి, విశ్వ నాథ్,భార్గవ్,శివాంజనేయరెడ్డి.వెంకటరమణ.రాధాకృష్ణ. వెంకట నారాయణ. దండుసుబ్బరాయుడు,కార్తీక్‌రెడ్డి,రాజా.ప్రసాద్ రెడ్డి. రామ చంద్రారెడ్డి. రంగారెడ్డి... శ్రీనివాసులు. జగన్మోహన్ రెడ్డి. బత్తిన వేణుగోపాల్ రెడ్డి ముక్కావారిపల్లి సర్పంచ్ ఆరవ శ్రీధర్ పోలసాని కిరణ్ కుమార్ అమృతాల వెంకటేష్ తిప్పయాపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కమ్మ భవన్ నిర్మాణంకి విరాళం ఇచ్చిన వేమన సతీష్‌బాబు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేటలో నూతనంగా నిర్మించనున్న కాకతీయ సేవా సమితి "కమ్మ భవన్ " నిర్మాణానికి మాజీ తానా అధ్యక్షులు వేమన సతీష్ బాబు రూ 50,000,00 అక్షరాల యాభై లక్షల రూపాయలు విరాళాన్ని ప్రకటించారు పూర్వీకుల ఆశయాలను సంస్కృతి సంప్రదాయాలను రాబోవు తరాలు స్మరించుకునేలా భావితరాలకోసం నిర్మింప తలపెట్టిన "కమ్మభవన్ " నిర్మాణానికి నేను సైతం అంటూ ముందుకు వచ్చి బారీ విరాళాన్ని ( 50,000,00) ప్రకటించిన వేమన సతీష్ బాబు కి కమ్మ కుటుంభ సభ్యులందరి తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు ఈ శుభ సందర్భ ముగా కమిటీ సభ్యులు దుశ్శాలువ గజమాలతో వారిని ఘనంగా సత్కరించడం జరిగినది వేమన రామ క్రిష్ణయ్య నాయుడు వారి ధర్మపత్ని శ్రీమతి గిరిజ కుమారి గార్ల కుమా రుడైన వేమన సతీష్ బాబు తను అమెరికా వెళ్లినప్పటి నుండి ఇప్పటి వరకు ఎన్నో సహాయ సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు సాఫ్ట్ వెర్ అవ్వాలని ఆశలతో అమెరికాలో చదువు కోవాల న్నా ఉద్యోగం చేయాలనుకొన్నా ఎంతో మంది విద్యార్థులకు వీసాల రూపంలో మంచి యూని వర్సిటీలలో అడ్మిషన్ల రూపంలో ఎంతో సహాయం చేయడమే కాకుండా ఎంతో మంది విద్యార్థులను తాత్కా లికంగా తన ఇంటిలో ఆశ్రయం ఇచ్చి చేదోడుగా నిలిచి విద్యార్థులు ఉద్యోగాలలో స్థిరపడి ఉన్నత స్థాయి పొందడానికి కారకుడయి నాడు అన్నమయ్యజిల్లాలోనేకాకుండాఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మొత్తం తన సామాజిక కార్యక్రమాలతో ప్రజ లకు చేరువయ్యారు వేమనకి అత్యంత సంతో షకరమైన విషయం తన స్వస్థలం బి కమ్మ పల్లి లో నిరాశ్రయులయిన వంద మంది పేదవారికి తన సొంత స్థలంలో ఇల్లు కట్టించి ఇచ్చారు తన స్వస్థలం అయిన బికమ్మపల్లిలో 80,000,00లతో ఆలయాన్ని నిర్మించడమే కాకుండా అటు అమెరికాలోనూ ఇటు ఇండియా లోనూ నిత్యం సేవా కార్యక్రమాలతో అలుపెరగకుండా ఉండే వేమన మన సామాజిక వర్గ పునరుద్ధరణకు భూరి విరాళం ఇవ్వడం వారికి మన పట్ల ఉన్న అకుంట దీక్షకు నిదర్శనం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న అతి ముఖ్యమయిన నాయకులు మరియు కమ్మ నాయకుల అందరికి వేమన సతీష్ బాబుతో సుధీర్ఘ పరిచయం ఉంది.తాను సహాయం చేయడమే కాకుండామనజాతిఅభివృద్ధికివారందరిని భాగస్వా మ్యులను చెయ్యాలనుకోవడం తన గొప్పతనానికి నిదర్శనం సింహ భాగం మన సామాజిక వర్గం ఉన్న"తానా" లో గొప్ప మార్పును తీసుకురాగలిగిన సతీష్ వేమన దూర దృష్టి నాయత్వ లక్షణం ప్రతిభ మన అన్నమయ్య జిల్లా కాకతీయ సేవా సమితి(కమ్మసంఘానికి) నిరంతరం దొరుకుతా యని రాబోవు రోజుల్లో వారు ఆ దేవ దేవుని కృపా కటాక్షాలతో వారు ఎన్నో ఉన్నతమయిన పదవులను అలంకరించాలని కోరుకొంటూ కమ్మ కుటుంభ సభ్యులందరి తరుపున వారికి వారి కుటుంభ సభ్యులందరికీ ధన్యవాదములు తెలియజేస్తున్నాము అని అన్నమయ్య జిల్లా కాకతీయ సేవ సమితి అధ్యక్షులు గొల్ల పూటి శివన్నారాయణ చౌదరి తెలిపారు.ఈ కార్యక్రమం లో కాకతీయ సేవ సమితిసభ్యులు పాల్గొన్నారు

# త్యాగరాజ స్వామి 12వ ఆరాధన మహోత్సవం

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** శ్రీశ్రీశ్రీ త్యాగరాజ స్వామి 12వ ఆరాధన మహోత్సవాన్ని మంగళవారం న్యాయ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జే సి ఎస్ ఇంచార్జ్ కౌన్సిలర్‌పార్లపల్లికిషోర్‌లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా మార్కెట్‌లోవెలసినఆంజనేయస్వామిదేవస్థానంలోత్యాగరాజ స్వామి చిత్రపటా నికి ప్రత్యేక పూజలు నిర్వహించి బ్యాండ్ వాయిద్యాల మధ్య స్వామి వారి చిత్రపటాన్ని పల్లకిలో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూత్యాగరాజస్వామికర్ణాటక సంగీత త్రిమూర్తులలో ఒకరు అన్నారు.



# జాతిపిత మహాత్మాగాంధీ 76వ వర్ధంతి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** జాతిపిత మహాత్మాగాంధీ 76 వ వర్ధంతి సంద ర్భంగా మైదుకూరు అమ్మవారిశాలలో ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో సభ్యులు గాంధీ జి చిత్ర పటానికి పుల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సభ్యులు పల్లె వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలోగాంధీచేసినకృషినికొనియాడారు ఆర్యవైశ్య సభ వారు మైదుకూరు లోమహాత్మాగాంధీపొట్టిశ్రీరాములుకాంస్యవిగ్రహాలుత్వరలో ఏర్పాటు చేస్తామ న్నారు ఈ దొంతు వెంకటసుబ్బయ్య దరిశా వరహాలు గారి సునీల్ కుమార్ ఎలిసెట్టి గురు ప్రసాద్ పల్లె వెంకటేశ్వర్లు శంకురు రమణయ్య చిలంకూర్ మారుతిపబ్బతివేణు పేరూరు రాము అయ్యప్ప శెట్టి సురేంద్ర పద్ధతి మలిపెద్దు హరినాత్‌గోపాల్‌కోటశివయ్యఇమ్మిడిసెట్టిసతీష్ పాలూరు చంద్ర పాల్గొన్నారు.

# రహదారి భద్రత మహోత్సవాల అవగాహన ర్యాలీ

**పులివెందుల మేజర్ న్యూస్ :** జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలను పులివెందులలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం పులివెందులలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి పూలంగలి కూడలి వరకు రహదారి భద్రత మహోత్సవాల అవగాహన ర్యాలీని నిర్వహించారు. పులివెందులమోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో వాహనదారులు ప్రయాణం సమయంలో పాటించవలసిన నియమ నిబంధనలను వివరిస్తూ సురక్షితమైనప్రయాణానికిపాటుపడాలని నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీని నిర్వహించారు. అవగాహన ర్యాలీలో పులివెందుల సిఐ బాల మద్దిలేటి, ఆర్టీసీ అధికారులుపాల్గొనివాహనదారులకుపలు సూచనలు సలహాలు అందించారు.



## విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు

రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్, రచయిత గఫర్



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** విద్యార్థులు ఆత్మవిశ్వాసంతోపది పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం కావాలని రచయిత ఎస్పీ గఫార్ ,రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఎస్ దాదా పీర్ లు పిలుపునిచ్చారు. మంగళవారం పోరుమామిళ్లలోని ఓఎల్ఎఫ్ బాలికలఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఆరోగ్య రాణి అధ్యక్షతన పది పబ్లిక్ పరీక్షల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగాపాల్గొన్నవారు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునన్నారు. చక్కని చేతిరాతతో పరీక్షలు రాస్తే మంచి మార్కులు పొందవచ్చునన్నారు. విద్యార్థులు బృంద చర్చలలో పాల్గొని పాఠ్యాంశాలపై చర్చించు కుంటే విషయం చాలా కాలం జ్ఞాపకం ఉంటుందన్నారు. అనవసర భయాం దోళనలకు స్వస్తి చెప్పి శ్రద్ధగా చదవాలన్నారు .రాత్రి పది గంటలకు నిద్రపోయి తెల్లవారుజామున నాలుగు గంటలకు లేచి చదివితే ప్రయోజనం ఉంటుందన్నారు .పరీక్షలు పూర్తయ్యే వరకు సెల్‌ఫోన్లు,టీవీలకు దూరంగా ఉండాలన్నారు .పరీక్షలలోమంచిమార్కులు సాధించి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆకాంక్షలు నెరవేర్చాలన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులై పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. హెచ్ ఎం ఆరోగ్యరాణి మాట్లాడుతూ ఏకాగ్రతతో చదివి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు సిస్టర్ విజయరాణి ,జాని, ఇందిర, మల్లిక ,సరళ ,కావేరి తదితరులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బి మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## కమిషనర్ నరసింహారెడ్డికి అభినందనల వెల్లువ

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పుంపాలక సంఘ కమిషనర్‌గా విధులు నిర్వహించి చిత్తూరు జిల్లాకు బదిలీ అయిన శుభ సందర్భంలో కమిషనర్ నరసింహారెడ్డికి అభినం దనల వెల్లువ వెదజల్లడం జరిగింది. మంగళ వారం పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పులివెం దులలో కమిషనర్ నరసింహారెడ్డి బదిలీపై ట్రాన్స్ఫర్ వెళుతున్నటువంటి నేపథ్యంలో ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ మధు రెడ్డి, పాడ ఓ ఎస్ డి అనిల్ కుమార్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ రంగారెడ్డిలు, దుశాల్వ గజమాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా



ప్రముఖులు మాట్లాడుతూ పులివెందులలో కమిషనర్ నరసింహారెడ్డి గతంలో పులివెందులలో సానిటరీ ఇన్స్పెక్టర్ గా పనిచేసి మంచి పేరు సంపాదించుకోవడం జరిగిందని, అనంతరం వైకాపా ప్రభుత్వం వచ్చిన వెంటనే మళ్ళీ మున్సిపల్ కమిషనర్ గా విధులు చేపట్టి పట్టణ ప్రజలతో, ప్రజా ప్రతినిధులతో మున్సిపల్ సిబ్బందితో సమన్వయ పరుచుకుంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సంబంధిత అధికారులకు, చైర్మన్ లకు, వైస్ చైర్మన్ లకు సిఫార్సు చేసి సమస్యలను సత్వరమే పరిష్కారం మార్గం చూపే విషయాలలో తన వంతు డ్యూటీ బాధ్యతలను సక్రమంగా నిర్వహిం చేవాడని, ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి అని, పులివెందులలో ఎంతోమంది కమిషనర్లు వచ్చి వెళ్లారు కానీ, కమిషనర్ నరసింహారెడ్డి పులివెం దుల ప్రాంత సొంతవాడిలా అందరి ఆదర అభిమానాలు సంపాదించుకోవడం సంతోషించ దగ్గ విషయమని ఇటువంటి కమిషనర్ రాబో



రోజుల్లో మళ్లీ పులివెందులలో ప్రజలకు సేవలు అందించే విధంగా అవకాశాలు ఉంటే తప్పకుండా మళ్లీ పులివెందులకు పిలుచుకుం టామని వైయస్ మనోహర్ రెడ్డి తెలియజేస్తూ సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన కమిషనర్ జీవీ రమణారెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, పార్లపల్లి కిషోర్, పురుషోత్తం డేనియల్, మూలి మహేశ్వర్ రెడ్డి, రంగనాయకులు, విజయ్ నాయుడు, లక్ష్మీ భార్గవి, లక్ష్మీ ప్రసన్న, గుల్జార్ బేగం, శ్యామల ,రాజేశ్వరి, పుష్పావతి, కో ఆప్షన్ చంద్రమౌళి ఇతరకౌన్సిలర్లువైకాపానాయకులు సికె వెంకటనాథరెడ్డి, వీరారెడ్డి, పద్మనాభ రెడ్డి, మస్తాన్, రవి, ఆర్యవైశ్య సంఘ సభ్యులు, మెప్మా సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది, పులివెందుల పట్టణ ప్రజలు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

## పేదలకు ఒక వరం : కొరముట్ల శ్రీనివాసులు



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణం వైసీపీ కార్యాలయం నందు పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డి చొరవతో 10 లక్షల రూపాయల విలువ గల సీఎం సహాయనిది నుండి చెక్కులను లబ్ధిదారులకు ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు మంగళవారం సాయంత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ మందల నాగేంద్ర,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, ఉప సర్పంచ్ తోట శివ సాయి,సీనియర్ నాయకులు పాటురి శ్రీనివాసులు రెడ్డి, వీరనారాయణరెడ్డి, పట్టణ కన్వీన రమేష్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## ఇంటింటికి జనసేన-టిడిపి కార్యక్రమం

– శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో సంబరాలు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వైకాపా పాలన నుండి రాష్ట్ర ప్రజలకు విముక్తి కల్పించేందుకు మదనపల్లి జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటికి జనసేన – టిడిపి కార్యక్రమం 50వ రోజుకు చేరుకుంది.దీనిని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక శ్రీకృష్ణదేవ రాయల సర్కిల్ నందు 50 రోజుల సభను కేక్ కట్ చేసి నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు,ఉమ్మడి చిత్తూరు జిల్లాల ప్రధాన కార్యదర్శి దారం అనిత,సీనియర్ నాయకులు దారం హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రజలతో మమేకమై వారి కష్టనష్టాలను సాదరంగా ఆలకించి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ప్రజలకు తీసుకెళ్లి 50 రోజులుగా నిర్విరామంగా కొనసాగుతున్న ఈ మహా యజ్ఞానికి సహకరించిన నాయకులు,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు.ఇదే స్ఫూర్తితో మున్ముందు ప్రజలల్లోకి మరింత విస్తృతంగా వెళ్లి పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి చేసే వరకు విశ్రమించమని,రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి ప్రభుత్వాన్ని స్థాపించి ప్రజలకు సుస్థిరమైన,నీతివంతమైన,నిజాయితీ పరిపాలన పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వీర మహిళలు మల్లికా,రూప,పద్మావతి జయమ్మ,ప్రభావతి పెద్ద సంఖ్యలో వీర మహిళలు మరియు దారం హరిప్రసాద్, రఘునాథ్,ఆకుల శంకర,అశ్వత్ రాయల్,కోటకొండ చంద్రశేఖర్, శ్రీనాథ్,పతి, శివా,శీన, గంగాధర్, గోపాల్,సోను,హర్ష యాసిన్, గణేష్, ధరణి, శేఖర్, బహదూర్,ముఖేష్, అరవింద్,అబ్దుల్ మజీద్, మహమ్మద్ గౌస్,పెద్ద సంఖ్యలో వీర మహిళలు,కార్యకర్తలు తెలుగుదేశం కార్యకర్తలు కోలాహలంగా పాల్గొన్నారు.



## కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్స్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా ఆరవరోజులో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. వై . నాగేంద్రమ్మ ఆధ్వర్యంలో వై ఎస్ వి ఆర్ ఎంకాలేజ్ విద్యార్థినిలు అయిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు దత్తత గ్రామమైన బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్యకర మైన సలహాలను వివరిస్తూ, క్రీడలు మనో వికాసంలో భాగమని తెలుపుతూ, వివిధ క్రీడలను పిల్లలతో ఆడించటం జరిగినది, ఈ కార్యక్రమంలో భాగంగా ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, ఎస్టిఐ కౌన్సిలర్ బాదల్ వల్లి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.



# క్రైస్తవులకు ఇచ్చిన మాటను సీఎం వై.ఎస్.జగన్ నిలబెట్టుకొన్నారు

– డాక్టర్ విమలా రెడ్డికి మదనపల్లెకు ఆహ్వానం – అన్నమయ్య జిల్లా వైకాపా క్రైస్తవ విభాగ అధ్యక్షులు బోనాసి జాన్ బాబు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** విజయవాడ నందు డాక్టర్ విమల రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి మదనపల్లిలో జరిగే చర్చి పాస్టర్ల సమావేశానికి ఆహ్వానించారు అన్నమయ్య జిల్లా వైయస్సార్సిపి క్రైస్తవ విభాగ అధ్యక్షులు బోనాసి జాన్ బాబు.స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి చెల్లెలు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మేనత్తను కలసి పుష్పగుచ్చం అందించి సన్మానించారు.ఈ సందర్భంగా మంగళవారం డాక్టర్ విమలారెడ్డి మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని,క్రైస్తవ సంఘాలకు చర్చి పాస్టర్లకు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించాలని జాన్ బాబుకు సూచించారు. ముఖ్య మంత్రి ఇచ్చిన మాట నిలబెట్టు కున్నారని అలాగే రాష్ట్రంలో పలు క్రిస్టియన్ కమ్యూనిటీలు భవనాలు,త్వరలో గౌరవ వేతనం కొరకు మూడవ విడత పాస్టర్లకు మంజూరు అవుతాయన్నారు.భవిష్యత్తు లో రూ.5 వేల నుండి రూ.10 వేల రూపాయలు వరకు గౌరవేతనం ఇచ్చేటట్లు హామీ లభించిందని తెలిపారు. రాష్ట్రంలో అన్ని క్రైస్తవ సంఘాలు సహాయ,సహకారాలు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల నుండి వచ్చిన క్రిస్టియన్ విభాగ అధ్యక్షులు,అన్ని చర్చిల పాస్టర్లు మరియు క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు,జాన్సన్ ప్రభుత్వ ముఖ్యమంత్రి సలహా దారులు ఫాదర్ బాలస్వామి,మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ జాన్ వెస్లీ,మైనారిటీ కమిషన్ ఉప చైర్మన్ డానియల్,చిత్తూరు జిల్లా క్రైస్తవ విభాగ వైస్ చైర్మన్ ధను రాజు,బాలరాజు,జాన్సన్లు పాల్గొన్నారు.

# వచ్చేది మళ్లీ జగనన్న ప్రభుత్వమే

– ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి



**దువ్వూరు, మేజర్న్యూస్ :** రాష్ట్రంలో జరగబోవు సాధారణ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని రెండవసారి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమని మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు.మండల కేంద్రమైన దువ్వూరు గ్రామానికి చెందిన కటారు రాఘవేంద్ర రాయల్, కటారు రఘు, అర్ధాకుల కృష్ణయ్య బండి లక్ష్మీదేవి బండి రాజేష్ బండి నాగేంద్ర తోట సుబ్బ నారాయణ యనమల సుబ్బరాయుడు శెట్టిపల్లె మునయ్య వారి అనుచరులు పలు కుటుంబాలను టిడిపి పార్టీ నుండి వైఎస్సార్సీపీ పార్టీ లోకి పార్టీ కండువా కప్పి పార్టలోకి చేర్చుకున్న మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి , రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపేలురెడ్డి, మైదుకూరు నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను ఆకర్షించి వైకాపాలో చేరుతున్నారని, ప్రతి కార్యకర్తకు మేలు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ, జడ్పిటిసి ,వైస్ ఎంపీపీ, సచివాలయమృగసారధుల మండల కన్వీనర్, మండలానికి సంబంధించిన సర్పంచులు,ఎంపిటిసిలు,వైఎస్ఆర్సిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో రజనీకాంత్ సినిమా షూటింగ్



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ సినిమా షూటింగ్ చిత్రీకరణలో భాగంగా మండలంలోని నిడ్జి గ్రామ సమీపంలోని సానపల్లి మధుసూదన్ రెడ్డికి చెందిన నాపరాయి గనిలో తమిళ సూపర్ స్టార్ 170 సినిమా చిత్రీకరణ కొనసాగింది. హీరోను చూసేదానికి ప్రజల పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రజలను చూసిన రజనీకాంత్ అభివాదం చేయడంతో అభిమానులు కేకలతో ఈలలు కేకలతో మార్మోగిన గనులు. కాగా బుధవారం కూడా సినిమా షూటింగ్ చేస్తారని తెలియ వచ్చింది.

# ఎస్ఆర్పిగా నియామకమైన చెరుకూరు శ్రీనివాసులు



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగు పీజిటీగా పనిచేస్తున్న చెరుకూరు శ్రీనివాసులు స్టేట్ రిసోర్స్ పర్సన్(ఎస్ఆర్పి)గా నియమించారు. ఈ మేరకు సమగ్ర శిక్ష అభియాన్ పథకం రాష్ట్ర డైరెక్టర్ జీ.శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 20 నుంచి 23 వరకు రాష్ట్ర టీములు జిల్లాల పర్యటనలకు రాష్ట్రస్థాయిలో లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం (ఎల్ఐపి) మానిటేరింగ్ కోసం సమాయత్తం అవుతున్నారు. దీంతో రాష్ట్రంలోని 13 జిల్లాలకు సంబంధించి అన్ని సబ్జెక్టులకు గాను ఎస్ఆర్పిలను నియమించారు. వైఎస్ఆర్ కడప జిల్లా నుంచి తెలుగు సబ్జెక్టు ఎస్ఆర్పిగా చెరుకూరు శ్రీనివాసులు నియామకమయ్యారు. అలాగే అనంతపురం ఉమ్మడి జిల్లాలకు ఎల్ఐపి మానిటేరింగ్ కు వెళ్లనున్నారు.

# నిరుద్యోగ యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

పాఠకులకు లైబ్రరీలో అనువైన వసతులు – శాఖ గ్రంధాలయం అధికారిణి ఆర్.వసంత కుమారి వెల్లడి



**మదనపల్లె,మేజర్న్యూస్ :** పోటీ పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత స్థానిక శాఖ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని మదనపల్లి శాఖ గ్రంథాలయం అధికారిణి ఆర్.వసంత కుమారి తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ స్థానిక గ్రంథాలయంలో పాఠకులు చదువుకోవడానికి లైబ్రరీలో అనువైన వసతులు ఉన్నాయన్నారు.ప్రతి రోజు తెలుగు,ఇంగ్లీష్ దినపత్రికలు 12,వారపత్రికలు 2 పక్ష పత్రికలు మాస పత్రికలు 13 అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.అదేవిధంగా పాఠకులు చదువుకోవడానికి వీలుగా 20,981 పుస్తకాలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు.ప్రస్తుతం 4216 మంది సభ్యత్వం కలిగిన వారు ఉన్నారని వెల్లడించారు.అన్ని రకాల పోటీ పరీక్షల్లో ప్రావీణ్యత పెంపొందించు కోవటానికి తెలుగు ఇంగ్లీష్ మీడియం సంబంధించిన పుస్తకాలు లైబ్రరీలో అందుబాటులో ఉన్నాయన్నారు.అలాగే మహిళలు,చిన్న పిల్లలకు అనేక రకాల పుస్తకాలు, పెద్దలకు ఆధ్యాత్మిక గ్రంధాలు,నవలలు ఉన్నాయని వివరించారు.జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షురాలు మధుబాల ప్రత్యేక చొరవతో అనేక రకాల కొత్త పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు.వీటిలో తెలుగు పుస్తకాలు 14,160,ఇంగ్లీష్ 4931,హిందీ 1397,ఉర్దూ 77,ఇతర పుస్తకాలు 416 పాఠకులు చదువు కోవడానికి సిద్ధంగా వున్నట్లు వెల్లడించారు.కావున తల్లితండ్రులు తమ పిల్లలను గ్రంధాలయానికి వచ్చి వారికి నచ్చిన పుస్తకాలు చదువుకోనేలా ప్రోత్సహించాలని కోరారు. మహిళలు, సీనియర్ సిటీజన్స్ లైబ్రరీని సందర్శించాలన్నారు.

# రాజంపేట పార్లమెంట్ అభివృద్ధిలో ఎంపీ మిథున్ రెడ్డిది ప్రత్యేక ముద్ర

– ఆయన చొరవతో మదనపల్లెకి మెడికల్ కళాశాల – వైకాపా రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి షేక్ లియాఖత్ అలి



**మదనపల్లె,మేజర్న్యూస్ :** రాజంపేట పార్లమెంట్ అభివృద్ధిలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ప్రత్యేక ముద్ర వేశారని వైకాపా రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి షేక్ లియాఖత్ అలి పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ వర్ధమాన రాజకీయాల్లో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఓ బలమైన నేత అని,ఇటు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,అటు ఢిల్లీ పెద్దలతో మంచి సంబంధాలు కలిగిన నాయకుడని కితాబు నిచ్చారు.జనవరి 26న మదనపల్లి పట్టణంలో నిర్వహించిన సభకు ఎంపీ హాజరు కాగా ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు.మదనపల్లి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో,మాజీ ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి సహకారంతో సభ దిగ్విజయంగా పూర్తికావడం శుభసూచక మన్నారు.ఇప్పటికే రెండుసార్లు ఎంపీగా రాజంపేట పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేశారని,అందుకోసం కోట్లాది రూపాయలు మంజూరు చేశారన్నారు. మరి ముఖ్యంగా మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. మెడికల్ కళాశాల,చారిత్రాత్మక భేటీ కళాశాల ప్రభుత్వ పరం చేయడం,మదనపల్లి నుండి తిరుపతికి నాలుగు వరుసల రహదారిని మంజూరు చేయడం వెనుక ఆయన కృషి అమోఘమని కొనియాడారు.ఆయన చేసిన అభివృద్ధిని ప్రజల గమనించి,ముచ్చటగా మూడోసారి ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఇక మదనపల్లి నియోజకవర్గం వైసీపీ ఇంఛార్జ్గా నిస్సార్ అహ్మద్ సరైన వ్యక్తి అని,నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయగలిగే సమర్ధత కలిగిన నాయకుడన్నారు.ఆయనకు మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి తోడుకావడంతో మదనపల్లెలో వైసీపీ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మరోసారి వైఎస్ఆర్సిపి ప్రభంజనం సృష్టిస్తుందని, రాజంపేట పార్లమెంట్,మదనపల్లి నియోజ కవర్గంలో అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మదనపల్లి ఎమ్మెల్యే టికెట్ శ్రీకాంత్ గాజుల కేనా..!

టిడిపి జనసేన అధిష్టానంతో టచ్లో శ్రీకాంత్



**మదనపల్లె, మేజర్న్యూస్:** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మదనపల్లి ఎమ్మెల్యే టికెట్ టిడిపి లేదా జనసేన అభ్యర్థులకు రంగంలోకి దిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇందులో భాగంగా టిడిపి జనసేన పొత్తులో ఎమ్మెల్యే టికెట్ రేసులో ప్రముఖ ఎన్నారై శ్రీకాంత్ గాజుల ముందంజలో ఉన్నారు. అటు టీడీపీ అధిష్టానం, ఇటు జనసేన అధిష్టానంతో సత్సంబంధాలు కలిగి ఉన్న శ్రీకాంత్ గాజుల పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఇటీవల పీలేరులో జరిగిన రా కదలిరా బహిరంగ సభ విజయవంతమైన నేపథ్యంలో పలువురు టిడిపి టికెట్ను ఆశిస్తున్నారు, అంతేకాకుండా జనసేన నాయకులు కూడా ఈ సభకు హాజరై తమ సత్తా చాటుకున్నారు. ఈ నేపథ్యంలో పాత కాపులతోపాటు కొత్త వ్యక్తిని దించాలనే ఉద్దేశంలో రెండు పార్టీలు ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఇందులో భాగంగా మదనపల్లికి చెందిన శ్రీకాంత్ గాజుల జనసేన, టిడిపి అగ్ర నాయకుల టచ్లో ఉన్నారు. నియోజకవర్గంలో శ్రీకాంత్ బంధుత్వం, స్నేహితులు శ్రేయోభిలాషులతో శ్రీకాంత్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఉన్నత విద్యావంతుడైన శ్రీకాంత్ వైపు యువత ఎక్కువ మక్కువ చూపుతోంది. ఇటీవల మదనపల్లి మిషన్ కాంపౌండ్లో యువతను ప్రోత్సహించేందుకు శ్రీకాంత్ గాజుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొట్ట తొలిసారిగా ఫ్లడ్ లైట్ వెలుతురులో నాలుగు రోజులు పాటు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. దీంతో శ్రీకాంత్ పేరు నియోజక˘వర్గంలో మారు మోగింది. మదనపల్లి లో సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుకు దూసుకు వెళ్తున్న శ్రీకాంత్ ఎవరా అని, అటు రాజకీయ నాయకులు, ఇటు ప్రజలు, యువతలో శ్రీకాంత్ పేరు నాన్నతోంది.. గుర్రంకొండలో పుట్టిన శ్రీకాంత్ విద్యాభ్యాసం పదో తరగతి వరకు మదనపల్లిలోనే సాగింది. బెంగళూరులో ఉన్నత విద్యాభ్యాసం చేసిన శ్రీకాంత్. లండన్, అమెరికా దేశాల్లో సాఫ్ట్వేర్ టెక్నాలజీ ఉద్యోగాల్లో బాగా రాణించారు. తాను పెరిగిన ఊరికి తన వంతు ఏదైనా చేయాలని ఉద్దేశంతోరాజకీయాల్లోకిఅడుగు పెట్టాలని శ్రీకాంత్ భావించారు. ఇందులో భాగంగా గత రెండు నెలలుగా నారా లోకేష్, జనసేన నేత పవన్ కళ్యాణ్తో పలుమార్లు చర్చలు జరిపారు. మదనపల్లి ఎమ్మెల్యే టికెట్ ఈ రెండు పార్టీలలో ఎవరికి ఇచ్చిన తాను పోటీ చేస్తానని శ్రీకాంత్ ఆసక్తి కనబరిచారు. ఈ క్రమంలో రెండు పార్టీల అధినేతలు ప్రస్తుతం రేసులో ఉన్న రాజకీయ నాయకులతో పాటు శ్రీకాంత్ పేరుని కూడా పరిశీలిస్తున్నారు.

# బలహీన వర్గాల వారిని జగన్ సర్వనాశనం

## జగన్ ఇంటికి పంపించేందుకు జనం సిద్ధమయ్యారు - మీడియా సమావేశంలో సీఎం జగన్‌పై బత్యాల



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అతి నీచ మైన నియంత పాలన సాగిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల వారిని సర్వనాశనం చేశారని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు దుయ్యపట్టారు. మంగళవారం నాడు ఆయన రాజంపేటలో మీడియా మిత్రులతో మాట్లాడుతూ మహిళలపై రాష్ట్రంలో రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని ఆరోపించారు. అదేవిధంగా చంద్రబాబు నాయుడు బెయిల్ రద్దుచేసి జైలుకు పంపించాలని జగన్ ప్రభుత్వం కోర్టుకు వెళ్లిన కేసులో ప్రభుత్వానికి సుప్రీంకోర్టు మొటిక్కాయలు వేసిందని అయినా కూడా సిగ్గు రాలేదని విమర్శించారు. ప్రభుత్వ నిధులతో సిద్ధం కార్యక్రమాలకి బోర్డులు వేసుకోవడం దారుణం అన్నారు. ఇప్పటికే జగన్ నియంత పాలన నచ్చక వైసిపి ఎమ్మెల్యేలు నలుగురు ఎంపీలు నలుగురు రాజీనామాలు చేశారని మరికొందరు ఎమ్మెల్యేలు ఎదురు తిరిగి బయటకు వచ్చారని ఇంకా 25 మంది ఎమ్మెల్యేలు త్వరలో బయటకు వచ్చేందుకు క్యూ కట్టి ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని దానిని అంతమొందిం చేందుకు వచ్చే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో జగన్ ఇంటికి పంపించేందుకు రాష్ట్ర ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. లిలిఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసినందుకు రాష్ట్ర ప్రజలకు బేసరత్తు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఎం. వెంకటేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు ఇంకా పెద్ద ఎత్తున టీడీపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు పాల్గొన్నారు.

# కమ్మ భవన్‌కి విరాళం : ప్రకటించిన "వేమన" సతీష్



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** అటు అమెరికాలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో తన సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువ యిన వేమన సతీష్ మరోమారు అన్నమయ్య జిల్లా రాజంపేటలో నూతనంగా నిర్మించనున్న కాకతీయ సేవా సమితి "కమ్మ భవన్ " నిర్మాణానికి మాజీ తానా అధ్యక్షులు వేమన సతీష్ రూ 50,000,00/- అక్షరాల యాభై లక్షల రూపాయలు బారీ విరాళాన్ని ప్రకటించారు ఈ సందర్భముగా కమ్మ సంఘం ప్రతినిధులు వారిని దుశ్శాలువ గజమాలతో ఘనంగా సత్కరించడ మయినదిఈ కార్యక్రమములో భాగంగా జిల్లా కమ్మ సంఘం అధ్యక్షులు గొల్లపూటి శివన్నారాయణ చౌదరి, కార్యదర్శి కొల్లి రెడ్డయ్య నాయుడు, ఉపాధ్యక్షులు నాగినేని నవీన్ నాయిడు, కోశాదికారిదగ్గుపాటివెంకటేష్‌నాయుడు,తెలుగుదేశంపార్టీ మాజీ మండలా ధ్యక్షులు తరిగోపుల సంజీవ్ నాయుడు , బాసినేని వెంకటేశ్వర్లు నాయుడు, ఎన్. ఆర్. ఐటీడీపీకువైట్‌ప్రధానకార్యదర్శిమల్లి మరోతు,కమ్మ సంఘం కార్యవర్గ సభ్యులు గోనుగుంట్ల మల్లికార్జున నాయుడు , దియ్యాల రమణ, కొల్లపనేని రాంబాబునాయుడు,మేకానరసింహులునాయుడు,గొల్లపూటి బాలసుబ్రమణ్యం నాయుడు,పతకమూరి తారక్, గోనుగుంట్ల జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# ఫిబ్రవరి 5 నుండి డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ,జర్మనీలో ఉపాధి




**పులివెందుల మేజర్‌న్యూస్ :** ముంబైకి చెందిన డి బి స్కిల్స్,ఐడియాస్ స్కిల్స్ సౌజన్యంతో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో పులివెందుల పట్టణం లోని వైయస్సార్ ఇస్తా ఆవరణలో హెవీ లైసెన్స్ కలిగి,40 సంవత్సరాలు లోపు వయసు గల యువతి యువకులకు ఉచితంగా 120 రోజుల శిక్షణ పూర్తి జర్మనీ బాషలో ఇచ్చి, జర్మనీ లో ఉపాధి అవకాశాలు కల్పించబడును, అలాగే ఉచిత వసతో, ఉచిత భోజన సదుపాయాలు కల్పించ నున్నట్లు శిక్షణ శిబిరం జనరల్ మేనేజర్ బాల గురవప్ప, సేవాసమితి అధ్యక్షులు రాజు లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఈ అవకాశం ఆంధ్రప్రదేశ్ లోని ఏ ప్రాంతం వారైనా అర్హులే అని,ఆసక్తి గల యువతి యువకులు 9966509364 కి సంప్రదించి పేర్లు నమోదు చేసుకోగలరు. దీనికి అవసరమైన అర్హతలు:1- పదవ తరగతి పాస్ ఆర్ ఫెయిల్,2- హెవీ మోటార్ వెహికల్ లైసెన్స్,3- 3 సంవత్సరాలు అనుభవం కలిగి ఉండాలి.

# షర్మిలమ్మా- అన్నపై అనుచిత వ్యాఖ్యలేల.మ్మా

## -డిస్టిక్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పైడిపల్లి కిషోర్



**పులివెందుల రురల్ మేజర్ న్యూస్ :** ఏపీ ఈసీసీ చీఫ్ షర్మిలమ్మ ముఖ్యమంత్రి జగన్ అన్న అని కూడా చూడకుండా అనుచిత వ్యాఖ్యలేల అని డిస్టిక్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పైడిపల్లి కిషోర్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ పీసీసీ చీఫ్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి షర్మిలమ్మ అన్న ముఖ్యమంత్రిని టార్గెట్ చేసినట్లుగా ఉంది. ప్రతిరోజు ముఖ్యమంత్రిపై పలు ఆరోపణలు గుప్పిస్తూవస్తున్నారు. కుటుంబం అన్నాక తగాదాలు, గొడవలు ఉండటం సహజమే అన్నారు. వాటికి పరిష్కార మార్గం కూడా ఉంటుందన్నారు. తన తండ్రి రక్తం తనలో ప్రవహిస్తుందన్న షర్మిలమ్మ మాటలకు అర్థమే లేదన్నారు. తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సుమారు మూడు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేశారన్నారు. ఆయన దీర్ఘకాలిక ఉద్యమాలు, సరైన ఆలోచనలు వివిధ వాటిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ రెండు పర్యాయాలు వైయస్ రాజశేఖర్ రెడ్డినిముఖ్య మంత్రిని చేసిందన్నారు. ఒకవేళ రాజ్యసభ సీటు కావాలని ఆకాంక్ష షర్మిల లో ఉన్నట్లయితే అది వైసీపీ నుంచి పొందే అవకాశం ఉందన్నారు. ఇంత మాత్రానికి జగన్‌పై అసంబద్ధ ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు. దీనివల్ల వైయస్ కుటుంబం పరువు పోతుంది గాని షర్మిలమ్మకు ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. వైయస్సార్ మరణానంతరం కాంగ్రెస్ పార్టీ వైయస్ కుటుంబ సభ్యులను పట్టించుకోకపోవడమేకాకుండా పక్కన పెట్టిందన్నారు. దీంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి వైదొలగి వైయస్సార్సీపి కొత్త పార్టీ స్థాపించారన్నారు. జగన్ 16 నెలల పాటు జైలు పాలు కావడానికి కాంగ్రెస్ ప్రధాన కారణమని ప్రజలు భావిస్తున్నారన్నారు. తండ్రిని పోగొట్టుకొని పుట్టెడు దుఃఖంలో ఉన్న జగన్ ఆదుకోవాల్సిన కాంగ్రెస్ పార్టీ బాధ్యతల నుంచి తప్పుకుందన్నారు. ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించిన కాంగ్రెస్ పార్టీలోకి షర్మిలమ్మ చేరిపోవడం ప్రజలకు ఎవరికీ ఇష్టం లేదన్నారు. ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఈ నాలుగున్నవేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపారని తెలిపారు. ఇప్పటికైనాషర్మిలమ్మ మనసు మార్చుకుని ముఖ్యమంత్రి జగన్ పై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని ఆయన కోరారు.

# కరోనా మృతులకు నివాళులఅర్పించిన వైద్య సిబ్బంది



**మదనపల్లి మేజర్‌న్యూస్ :** కరోనా మహమ్మారితో ప్రాణాలు కోల్పోయిన వైద్య సిబ్బంది ఆత్మలకు శాంతి కలగాలనిమంగళవారం మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో వైద్య సిబ్బంది క్యాండిల్స్ వెలిగించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం మదనపల్లి మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జమున, మెడికల్‌సూపరింటెండెంట్ డాక్టర్ పద్మాంజలి, ఆర్‌ఎంవో డాక్టర్‌ప్రసాద్ రాజు ఆధ్వర్యంలోజరిగింది. ఈసందర్భంగావారుమాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి, రోగులకు వైద్యం చేస్తూ వైద్య సిబ్బంది మృతి చెందారని తెలిపారు. అలాంటి వారి ఆత్మలకు మనశ్శాంతి కలగాలంటే ప్రతి ఏటా వైద్య సిబ్బంది క్యాండిల్స్ వెలిగించి మౌనం పాటిస్తూ నివాళులు అర్పించాలని విజ్ఞప్తి చేశారు. అంకితభావంతో ప్రాణాలకు తెగించి వైద్యం చేయడమే కాకుండా తమ ప్రాణాలను త్యాగం చేసారన్నారు. డాక్టర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# భారత స్వాతంత్ర సంగ్రామంలో గాంధీ పాత్ర అమోఘం

## - టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** భారతదేశ స్వాతంత్ర సంగ్రామంలో మహాత్మా గాంధీ పాత్ర అమోఘమని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం మదనపల్లె పట్టణం,నిమ్మలపల్లి సర్కిల్ నందు గల పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశ ప్రజల అందరిని ఒకతాటిపైకి తెచ్చి ఎన్నో ఉద్యమాలు త్యాగాలు చేసిన మహనీయుడన్నారు. ఆయన నడిచిన బాటలోని ప్రతి ఒక్కరు కూడా నడుచుకుని భావితరాలకు మహాత్మా గాంధీ యొక్క జీవిత సత్యాలను వివరిం చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆయన నడిచిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని,గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం కోసం ప్రతి ఒక్కరు కూడా అడుగులు వేయాలని కోరారు. అలాంటి నాయకత్వం ప్రపంచంలో ఏ ఒక్కరికి దక్కదని కొనియాడారు. ప్రస్తుత జనరేషన్ సైతం అలాంటి నాయకుల యొక్క గురించి తెలుసుకొని దేశభక్తిని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ మహిళా ప్రధాన కార్యదర్శి విజయమ్మ,రాజంపేట పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి పూల మురళి,గండికోట గణేష్,ఏ.ఆర్.శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అసౌకర్యాల నడుమ ప్రభుత్వ ఆసుపత్రి : ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంపై నిరసన



ఆస్పత్రి సూపర్డెంట్‌కు వినతిపత్రం ఇస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** అసౌకర్యాల నడుమ స్థానిక ప్రభుత్వాసుపత్రిలో బాధిత లేకుండా డాక్టర్లు వివరిస్తున్నారని జమ్మల మడుగు పట్టణంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ప్రజల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రధానమైన వి అయిన బాడీ ఫ్రీజర్,జనరేటర్ వంటివి లేవని వాటిని ఏర్పాటు చేయాలన డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల. శివకుమార్ తెలిపారు. మంగళవారం నాడు బిసి కాలనీ ప్రజలు చేస్తున్న నిరసనకు డివైఎఫ్ఐగా సంఘీభావం తెలపడం జరిగింది అన్నారు. నిరసన అనంతరం భాదితులు తో కలిసి ఆసుపత్రి సుపరిడెంట్ రఫిక్ పాషకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ సోమవారం నాడు బిసి కాలనీకి చెందిన అమ్మాయి మృతి చెందిన విషయం అందరికి తెలిసిందే అని అయితే ఆసుపత్రికి తెచ్చిన సందర్భంలో బాడీ ఫ్రీజర్ లేక పోవటంతో మరుసటి రోజుకి మృతదేహం చెడిపోయి చీమలు పట్టి బాడీ దుర్వాసన చెందిందని అన్నారు. దీనికి కారణం ఆసుపత్రిలో బాడీ ఫ్రీజర్ లేకపోవడం, ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం అన్నారు. వంద పడకల ఆసుపత్రిని బాడీ ఫ్రీజర్ పని చేయకపోవడం దారుణం అన్నారు. ఇదే కాదని ఆసుపత్రిలో కరెంటుపోతేజెనరేటర్ సౌకర్యం లేదు అన్నారు. అసౌకర్యాలు నడుమ ప్రభుత్వ ఆసుపత్రి నడుస్తుం దని అన్నారు. దీని విషయమై గతంలో అధికారుల దృష్టికి తీసుకుపోయి నా ప్రయోజనకరం లేకుండా పోయింది అన్నారు. సంబంధిత అధికారులుకు నిర్లక్ష్యం వహించిన సిబ్బంది పై చర్యలు తీసుకొని ఇప్పటికైనా ప్రజల సమ్యలు గుర్తించి కనీస సౌకర్యాలు బాడీ ఫ్రీజర్,జనరేటర్ వంటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నాము అన్నారు



ఆస్పత్రి ఎదురుగా నిరసన చేస్తున్న బీసీ కాలనీ ప్రజలు

## మదనపల్లె జిల్లా ఆస్పత్రిలో అన్యమత ప్రచారం



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లె జిల్లా ఆస్పత్రిలో మంగళవారం ఓ మహిళ అన్యమత ప్రచారం చేయడం తీవ్ర కలకలం రేపింది. వివరాలు.. మదనపల్లి జిల్లా అస్పత్రిలోని వార్డులోకి వెల్లి ఓ మహిళ యదేచ్ఛగా అన్యమత ప్రచారం చేస్తూ రోగులకు కరపత్రాలను పంంపిణీ చేసింది. ఈ వ్యవహారం గత కొంతకాలంగా సాప కింద నీరుల సాగుతున్న అధికారుల పట్టింపు లేని తన కారణంగా, ఆసుపత్రిలో అన్యమత ప్రచారం బిచ్చలవిడిగా మారింది. కాగా మంగళవారం జిల్లా ఆస్పత్రిలో ఓ మహిళ విచ్చలవిడిగా ఆస్పత్రిలోని రోగులకు కరపత్రాలను పంపిణీ చేస్తూ అన్యమత ప్రచారం చేస్తుండగా, గమంచిన సెక్యూరిటీ సిబ్బంది ఆమెను నిలదీయడంతో తిరగబడి మాట్లా డింది. చేసేది లేక సెక్యూరిటీ ఆ మహిళను మెడికల్ సూపరింటెండెంట్ ఎదుట హాజరు పరచగా తెలీక తప్పుచేశాను వెళ్ళిపోతానని సింపులుగా సమాధానం ఇచ్చి అక్కడి నుండి ఆమె జారుకోవడం జరిగింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి జిల్లా ఆస్పత్రిలో అన్యమత ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉందని బిజెపి ఆర్ఎస్ఎస్ బీహెచ్పీ నేతలు డిమాండ్ చేశారు. అధికారులలో మార్పు రాకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని భార్గవ్, బాలాజీ, ఆనంద్ తదితరులు ఆస్పత్రి అధికారులను హెచ్చరించారు.

## అణగారిన వర్గాల ఆశా కిరణం కర్పూరి ఠాకూర్

**- బీజేపీ రాజంపేట పార్లమెంటు ప్రదాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్ కితాబు**

**- నాయీ బ్రాహ్మణ సంఘం ఆద్వర్యంలో ఘన నివాళి**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** నాయీ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ కు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం భారత రత్న ప్రకటించడం హర్షనీ యమని రాజంపేట పార్లమెంటు ప్రదాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్ పేర్కొన్నారు.నాయీ బ్రాహ్మణ సంఘం ఆద్వర్యంలో మంగళవారం త్యాగరాజ స్వామి ఆలయం వద్ద నిర్వహించిన సమావేశానికి బిజెపి రాజంపేట పార్లమెంటు జిల్లా ప్రదాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఇందులో భాగంగా కర్పూరి ఠాకూర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అణగారిన వర్గాలకు బిజెపి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు కొనియాడారు.అనంతరం యల్లంపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ దేశంలోని ఎందరో మహానుభావులను గుర్తించి వారు చేసిన సేవలకు తగిన విధంగా గుర్తింపు ఇస్తున్నది కేవలం బిజెపి ప్రభుత్వం మాత్రమేనన్నారు.రాజ్యాంగమే తన జీవన విధానంగా మార్చుకుని అణగారిన వర్గాలకు చెందిన ఠాకూర్ తనను ముఖ్యమంత్రి పనిచేసే సమయంలో బిసిలకు 26 శాతం రిజర్వేషన్ అమలు చేయడం,సంపూర్ణ మద్యపాన నిషేధం విధించారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రవికుమార్,అజమతుల్లా ఖాన్,నాయీ బ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు.

## భారత జాతికి స్వేఛ్ఛా స్వాతంత్ర్యం అందించిన మహనీయుడుకి ఘన నివాళి

### ఘన నివాళులు అర్పించిన టిడిపి మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్ :** భారత జాతికి స్వేచ్ఛ స్వాతంత్రం అందించి భారత జాతికి జాతిపిత అయ్యాడు అని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ రెడ్డిలి పేర్కొన్నారు. మంగళవారం పులివెందుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలోమహాత్మ గాంధీకి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం సాధించిన వారిలో గాంధీ ప్రథములు అని అందుకే దేశ ప్రజలు గాంధీని జాతిపిత అని పిలుస్తారు అని తెలిపారు. అంతే కాదు సత్యము, అహింస గాంధీ నమ్మిన ఆయుధాలు అని ఇప్పుడు యువత గాంధీ మార్గం లో నడిచి దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బ్రాహ్మణపల్లి వెంకట్రామిరెడ్డి కొరియర్ ప్రసాద్ నల్ల గరి భాస్కర్ రెడ్డి, సిద్ధారెడ్డి, మా భాష, కాసిం, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైసిపి ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి తీరుపై ధ్వజమెత్తిన విశ్వనాథరెడ్డి





**కలసపాడు మేజర్ న్యూస్ :** బద్వేలు నియోజకవర్గంలో సీనియర్ రాజకీయ నాయకులుగా ప్రతి పల్లెకు పరిచయస్తుడుగా,రైతులను చైన్యవంతులుగా చేసేందుకు ముందుకు వచ్చి ప్రాథమిక దశలో రైతుల ఆకాంక్షను సఫలం చేసేందుకు సజ్జ విత్తనాలు , ఎరువులు పురుగు మందులు సరఫరా చేస్తూ నిరుపేద రైతుల సంక్షేమం కోసమే అహర్నిశలు కష్టపడి రైతులకు అండగానిలిచి వారి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సీనియర్ రాజకీయ నాయకులు నల్లేరు విశ్వనాథ రెడ్డి.2001వ సంవత్సరములో కాంగ్రెస్ పార్టీకి కడప జిల్లాలో పెద్ద దిక్కుగా ఉన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డితో సత్ససంభందాలు కలిగిన విశ్వనాథరెడ్డి తన చాకషక్యంతో ప్రతిపల్లెలో ఉన్న బంధువర్గం స్నేహాలుఅదికంగా ఉన్నాయి. బద్వేలు శాసనసభ ఎన్నికలలో పోటీ చేసేందుకు ప్రస్తుత ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి 2005 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు టికెట్ కోసం ప్రయత్నంలో భాగంగా హైదరాబాద్లో జాతీయ కాంగ్రెస్ పార్టీ పిసి సి అధ్యక్షుడు గా ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డితో బద్వేలు శాసనసభ సీటు కోసం గోవింద రెడ్డిని పరిచయం చేసిన అనంతరం పలు విషయలు చర్చించిన విషయం అందరికీ తెలిసిందే. డీసీ గోవింద రెడ్డినీ ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ అధిష్టానం విశ్వనాథ రెడ్డికి అప్పగించిన విషయం సీనియర్లకు తెలియదా నాటినుండి నేటివరకు గోవిందరెడ్డి చెప్పినట్లే చేస్తూ ఉన్నప్పటికీ తనను నమ్ముకున్న తన వెంట ఉన్న పార్టీ కార్యకర్తలకు ప్రజాప్రతి నిధులకు, సంబంధించి ఎలాంటి సహాయ సహకారాలు అందక పోగా ఏ చిన్నఅవకాశం వచ్చినా పార్టీ తరపున సహాయం చేసే అవకాశం లేదు అందువల్ల కష్టపడి పార్టీలో పనిచేస్తున్న నాయకులు కార్యకర్తలు అభిమానులకు ఎలాంటి అవకాశము లేదు.మరి ముఖ్యంగా బద్వేల్ నియోజక వర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి గా ఎవరినీ ఎంపిక చేయాలని విషయంలో కూడా పోటీలో ఎవరున్నరనే చర్చలు నడుస్తున్నాయి . ఈ విషయం డాక్టర్ సుధా పేరును గుర్తించి ఆమెకే ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయించారని తెలియడంతో ఎమ్మెల్సీ గోవిందరెడ్డి పార్టీలో పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వడంలేదన్న ఆరోపణలు వచ్చాయి.నియోజక వర్గంలోని ప్రతి విషయములో ఒకే ఒక్క వ్యక్తి కరెంటు రమణారెడ్డికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పార్టీలో పనిచేస్తున్న నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎమ్మెల్సీ పై వ్యతిరేక జండా ఎత్తే అవకాశాలు మెండుగా ఉన్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నియోజక వర్గ సీనియర్ రాజకీయ నాయకులు నల్లేరు విశ్వనాథ రెడ్డికి ఎలాంటి సమాచారం తెలియజేయ కుండానే అభ్యర్థిని, నియమించడంతో పోరుమామిళ్ల వైసిపిలో భగ్గుమన్న విభేదాలు వైసీపీలో ఉంటూ వైసిపి కార్యకర్తలకు మండల ప్రజలకు అన్ని వేళల సహాయం సహకారాలు అందిస్తున్న బద్వేల్ సీనియర్ నాయకుడు వైసీపీ లీడర్ నల్లేరు విశ్వనాథరెడ్డి పోరుమమిల్ల ప్రాంతంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ బద్వేల్ వైసీపీ ఎమ్మెల్యే సుధాను అభ్యర్థిగా కేటాయిస్తే మేము సహకరించమని , ఆపయ్యారు ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న డి సి గోవింద్ రెడ్డి వారికి వ్యతిరేకంగా అసమ్మతిమీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ అసమ్మతి వర్గంలో ఎంపిటిసిలు సర్పంచులు జడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు వందలాది మంది వైసిపి నాయకులు ఉన్నారు కావున తప్పనిసరిగా బద్వేల్ వైసీపీ టికెట్ సుధా కు కాకుండా వేరే వాళ్లకు ఇస్తే బావుంటుంది అనే కాన్సెప్ట్ మాది కావున తప్పనిసరిగా వైసీపీ గెలవాలంటే వైసిపి టికెట్ బద్వేల్ నియోజకవర్గం లో దళిత వర్గానికి చెందిన దళిత యువతి ఉపాధ్యాయురాలు తన భర్త ఓసి కులానికి చెందినవారు. వీరి తల్లిదండ్రులు ఉపాధ్యాయులుగా నియోజకవర్గం లో పని చేశారు అన్నికులాల్లో వారికి బందువులు అభిమానులు స్నేహితులు ఉన్నారు కాబట్టి బద్వేలు నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో వీరికి అవకాశం ఇస్తే బాగుంటుంది అని పలువురు ఉద్యోగులు కార్మికులు యువత రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## చంద్రబాబు సభలకు వస్తున్న జనాదరణచూసి ఓర్వలేక ప్రతి పక్షాలపై అక్రమకేసులు




**పీలేరు మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లాపీలేరు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా చంద్రబాబు చేపట్టిన సభలకు వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేక వైసీపీ ప్రభుత్వం ప్రతిపక్షాలపై అక్రమ కేసులు నమోదు చేస్తుందని,రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి కోటపల్లె బాబురెడ్డి ప్రభుత్వం పై మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పీలేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ శ్రేణులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కక్ష సాధింపు చర్యలతో తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకులతోపాటు ఆఖరికి ప్రధాన ప్రతిపక్షనేత చంద్రబాబుపై అక్రమ కేసులు నమోదు చేసి 52రోజులపాటు చేయని తప్పుకుశిక్ష అనుభ వించారని ఆవేదన వ్యక్తం చేశారు.చంద్రబాబుపై నమోదు చేసిన కేసుల్లో బెయిల్ రద్దు చేయాలని అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ వేయగా వైసీపీ ప్రభుత్వానికి చుక్కె దురైందని జగన్మోహన్ రెడ్డికి ఒక చంపపెట్టు లాంటిదని అన్నారు.వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను చంద్రబాబు ప్రజల్లోకి తీసుకుపో తున్నందుకే అక్రమ కేసులు నమోదు చేయడం, బెదిరింపులకు పాల్పడడం సబబుకాదని హితవుపలికారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మండల అధ్యక్షులు వారణాసి శ్రీకాంత్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు యల్లెల రెడ్డెప్పరెడ్డి, జయచంద్రా రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి స్పోట్స్ మల్లి,ప్రముఖనేత కొత్తపల్లి శ్రీనాద్ రెడ్డి,పోలిశెట్టి సురేంద్ర, మండల తెలుగు యువత అధ్యక్షులు రియాజ్,రెడ్డిబాష,రమణా రెడ్డి,సుబ్బయ్య, షౌఖత్, బిసి మండల అధ్యక్షులు అప్పస్వామి,కృష్ణయ్య, భాస్కర,వెంకటేష్,శ్రీ రాములు, రెడ్డిముని, గురుమోహన, అబ్బవరం సురేష్,వెంకట రమణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు ఆరుగురు అరెస్ట్..

ములకలచెరువు,మేజర్ న్యూస్, జనవరి30: ములకలచెరువు మండలంలోని గాలేటివారిపల్లి సమీపంలో మంగళవారం సాయంత్రం పేకాట ఆడుతున్నారని సమాచారం అందడంతో ఎస్సై గాయత్రి తన సిబ్బందితో దాడులు జరిపి ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ 4650/- స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గాయత్రి తెలిపారు.ఈ దాడిలో హెడ్ కానిస్టేబుల్ శంకర్ నాయక్, సిబ్బంది నర్సింహులు, నాగిన్, అంబ్రిష్ పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించిన సీఎం జగన్

## - ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణులకు సీఎం జగన్ సముచిత స్థానం కల్పించారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక దువ్వూరు రోడ్డులో ఆయన స్వంత నిధులతో నాయీ బ్రాహ్మణ కళ్యాణ మండపం నిర్మాణానికి 1 కోటి 65 లక్షల విలువైన 33 సెంట్ల స్థలాన్ని వితరణగా అందజేశారు. అనంతరం వైసీపీ సంక్షేమ పథకాలతో రూపొందించిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఎంపిపి శేఖర్ యాదవ్ మాట్లాడుతూ ఇతరులకు సేవ చేసి సంతోషాన్ని పొందే వ్యక్తి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అని కొనియాడారు. ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. టిటిడి బోర్డు మెంబరు యానాదయ్య మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల కోసం దేవాలయాలలో ఉద్యోగాలు కల్పించింది వైసీపీ అని, కావున తిరిగి జగన్ ను, రాచమల్లు ను గెలిపించుకోవాలని కోరారు. 20వ వార్డు కౌన్సిలర్ నాగేంద్ర మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణ కళ్యాణ మండపం కోసం స్వంత నిధులతో 1కోటి 65 లక్షల విలువ చేసే స్థలాన్ని అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులతో తమ కుటుంబానికి అవినాభావ సంబంధం వుందని నాయీ బ్రాహ్మణులకు తమ కుటుంబంతో అవినాభావ సంబంధం వుందని, తన మేనమామ పాతకోట విజయ మోహన్ రెడ్డి కి ఓట్లేసి ఆదరించారని, తనకు వెన్నంటే వున్నారని వివరించారు. ప్రొద్దుటూరు పట్టణంలో నాయీ బ్రాహ్మణ, రజక కులస్థులకు మాత్రమే కళ్యాణ మండపాలు లేవని గుర్తు చేశారు. కానీ వారు లేనిదే ఏ కార్యము పూర్తవదని, పేద వారైన నాయీ బ్రాహ్మణులు వారి వివాహ సమయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా వుండాలని తనను గతంలో వారు కలిసి కళ్యాణ మండపం నిర్మాణానికి సహాయం కోరితే తాను ఈ సహాయం చేశానని, నిర్మాణానికి భవిష్యత్తులో ఆర్థిక సహాయం చేస్తానని తెలిపారు. ఈ కళ్యాణ మండపంలో తొలుత నాయీ బ్రాహ్మణ వివాహాలకే ప్రాధాన్యత ఇవ్వాలని, వారి వివాహాలు లేని తేదీనే ఇతరులకు అవకాశం ఇవ్వాలని, నాయీ బ్రాహ్మణ వివాహాలకు ఈ కళ్యాణ మండపంలో కేవలం మెయింటెనెన్స్ ఛార్జీలు మాత్రమే వసూలు చేయాలని వివరించారు. నాయీ బ్రాహ్మణులకు టిటిడి బోర్డు నందు సముచిత స్థానం కల్పించింది వైసీపీ ప్రభుత్వమేనని తెలిపారు. తాను రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని, ప్రొద్దుటూరు ప్రజల హృదయాలలో రాచమల్లు సుస్థిర స్థానం కోసమే తపన పడతారన్నారు. రానున్న ఎన్నికల సమయంలో టిడిపి వారు అబద్దపు హామీలతో, బూటకపు ప్రచారాలతో ప్రజల ముందుకు వస్తారని, కానీ మీ సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేసిన పార్టీ ని, సహాయం చేసిన వారిని తిరిగి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మహిళా పక్షపాత ప్రభుత్వమిది

## -అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయం-ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** జగన్ ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వమని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి పట్టణం లో జరిగిన రాయచోటి మున్సిపాలిటీ మరియు రూరల్ మండలం వైఎస్ఆర్ ఆసరా నాల్గవ విడత సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాదయాత్రలో అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతు న్నారన్నారు. ఎన్నికల సమయానికున్న డ్వాక్రా రుణాలను నాలుగువిడతలుగా మాఫీ చేస్తామని చెప్పి నేటికి సంపూర్ణంగా ఆ హామీని నెరవేర్చి మాట నిలబెట్టుకున్నారన్నారు.వైఎస్ ఆర్ ఆసరా ద్వారా రాయచోటి నియోజక వర్గంలో నాలుగు విడతల్లో రూ 108,97,16,863 మాఫీ అయ్యిందన్నారు. రాయచోటి మున్సిపాలిటీ లో వైఎస్ఆర్ నాల్గవ విడత క్రింద 745 సంఘాలకు రూ 5.34 కోట్లు,రూరల్ మండలంలో 424 సంఘాలకు రూ 3,14,08,783లబ్ది చేకూరిందన్నారు. జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాల లబ్ది.. జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాల లబ్ది పొందడం జరుగుతొందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.2.50లక్షల కోట్ల నిధులను వివిధ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా ప్రభుత్వం అందించిందన్నారు. అమ్మఒడి కి రూ 30 వేల కోట్లు, చేయూత కు రూ 25 వేల కోట్ల నిధులును సీఎం జగన్ అందించారన్నారు. పెన్షన్ల కోసం రూ 1 లక్ష కోట్లను జగన్ ప్రభుత్వం వ్యయం చేయడం ఒక రికార్డ్ అని అన్నారు.33 లక్షల మందికి పక్కా గృహాలు ను మంజూరు చేయడం జరిగిందని,ఒక రాయచోటి నియోజక వర్గంలోనే 20 వేలకు పైగా పక్కా గృహాలు మంజూరు అయ్యాయని,93 జగనన్న కాలనీలునిర్మితమవుచున్నాయన్నారు. పట్టణ పేదల కోసం నారాయణరెడ్డిగారిపల్లె జగనన్న కాలనీ లో 6 వేల ఇళు ్లనిర్మితమవుచున్నాయన్నారు.జిల్లా కేంద్రాన్ని తీసుకెళ్లాలంటే ముందు నా శవాన్ని తొక్కుకుని వెళ్ళాలి. జిల్లా కేంద్రాన్ని తీసుకెళ్లాలంటే ముందు నా శవాన్ని తొక్కుకుని వెళ్ళాలన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే జిల్లాకేంద్రంగా రాయచోటిని తీసేసి మదనపల్లెను చేస్తామని చంద్రబాబు, రాజంపేటను చేస్తామని లోకేష్ లు చెప్పుచున్నారన్నారు.రాయచోటి జిల్లా కేంద్రాన్ని తరలించడం చంద్రబాబు వల్ల కానీ, ఎవరి వల్ల కాదన్నారు. ప్రాణాలైనా అడ్డుపెట్టైనా కానీ రాయచోటి జిల్లా కేంద్రాన్ని నిలబెట్టి తీరుతామన్నారు.జిల్లా కేంద్రాన్ని చంద్రబాబు నాయుడు తరలిస్తామని చెప్పుచుంటే ఈ ప్రాంత టిడిపి నాయకులు ఏమీ మాట్లాడక పోవడం దారుణమన్నారు.జగన్ కు ప్రచార సారథులు అక్కచెల్లెమ్మలే జగన్ కు ప్రచార సారథులు అక్క చెల్లెమ్మలేనన్నారు. టిడిపి దగ్గర కౌరవ సైన్యం ఉందన్నారు.సీఎం జగన్ పద్మవ్యూహంలో చిక్కుకునే అభిమన్యుడు కాదని, అర్జునుడన్నారు. జగన్ కు కృష్ణుడి రూపంలో అక్క చెల్లెమ్మలలు,పేదలు,ప్రజలు ఉన్నారన్నారు. ప్రభుత్వంలో మేలు జరిగి ఉంటేనే మద్దతుగా నిలవాలన్న వ్యక్తి సీఎం జగన్ ఈ ప్రభుత్వంలో మేలు జరిగిఉంటేనే మద్దతుగా నిలవాలన్న వ్యక్తి సీఎం జగన్ అని అన్నారు.ఈ విధంగా చెప్పే వ్యక్తిని ఎక్కడా చూసి ఉండమన్నారు అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను మరోమారు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. రాయచోటి పట్టణాన్ని అభివృద్ధి చెందిన పట్టణాలకు ఏమాత్రం తీసిపోని విధంగా అభివృద్ధి చేయడమే ధ్యేయం రాయచోటి పట్టణాన్ని అభివృద్ధి చెందిన పట్టణాలకు ఏమాత్రం తీసిపోని విధంగా అభివృద్ధి చేయడమే ధ్యేయమని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. తహాశీల్దార్ స్థాయి ఉన్న రాయచోటిని జిల్లా కేంద్రం చేయడం, పట్టణంలో వంద పడకల ఆసుపత్రి,4 అర్బన్ హెల్త్ సెంటర్లు,బస్ స్టాండ్ విస్తరణ, మున్సిపల్ సభా భవనం,నగరవనం,క్రికెట్ స్టేడియం ,మున్సిపల్ డైట్ పార్క్, రహదారుల విస్తరణ ,మహిళా డిగ్రీ కళాశాల, పట్టణంలోని నాలుగు వరుసల రహదారిలో ఎల్ ఈ డి స్ట్రీట్ లైట్లు, ప్రధాన కూడళ్ల సుందరీకరణ,ఎస్ ఎన్ కాలనీ లో టవర్ క్లాక్ తదితర ఎన్నో అభివృద్ధి పనులును చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, ,మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, రాయచోటి పట్టణంలోని నాయకులు కార్యకర్తలు, అభిమానులు సంబంధిత కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

**రాజంపేట, ప్రతినిధి మేజర్ న్యూస్:** క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని ఆర్ఐపిఈ భానుమూర్తి రాజు క్రీడాకారులకు సూచించారు.మంగళవారం రాజంపేట పట్టణంలోని ఇన్ఫాంట్ జీసస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు అండర్ 14 జాతీయ బాలికల కబడ్డీ లీగ్ మ్యాచ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐపిఈ భానుమూర్తి రాజు క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దృఢత్వానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటమి సమానంగా స్వీకరించాలన్నారు. మంగళవారం ఉదయం ప్రారంభమైన 22 వ మ్యాచ్ : కోర్ట్ నెంబర్ 1 లో చతిస్ ఘడ్ మరియు జార?ండ్ ల మధ్య ప్రారంభం కాగా ఈ మ్యాచ్ లో చతిస్ గడ్ 26 పాయింట్స్ తేడాతో విజయం సాధించింది.23 వ మ్యాచ్ : కోర్ట్ నెంబర్ 2 లో తమిళనాడు మరియు తెలంగాణ ల మధ్య ప్రారంభం కాగా ఈ మ్యాచ్ లో విచిత్రమైన మలుపుల మధ్య చివరికి ఇద్దరికి 56 పాయింట్స్ రావటంతో మ్యాచ్ టైగా ప్రకటించడం జరిగింది. 24 వ మ్యాచ్ : కోర్ట్ నెంబర్ 3 లో గోవా మరియు విద్యాభారతిల మధ్య ప్రారంభం కాగా ఈ మ్యాచ్ లో విద్యాభారతి 33 పాయింట్స్ తేడా తో విజయం సాధించింది. 25 వ మ్యాచ్ : కోర్ట్ నెంబర్ 1 లో చండిగర్ మరియు హిమాచల్ ప్రదేశ్ ల మధ్య ప్రారంభం కాగా ఈ మ్యాచ్ లో చండీఘర్ 18 పాయింట్లు హిమాచల్ ప్రదేశ్69 పాయింట్లు సాధించి విజయం సాధించింది.26 వ మ్యాచ్ : కోర్ట్ నెంబర్ 2లో కర్ణాటక మరియు రాజస్థాన్ ల మధ్య ప్రారంభం అయింది .ఈ మ్యాచ్ లో రాజస్థాన్ 13 పాయింట్స్ తేడాతో గెలిచింది.27 వ మ్యాచ్ : కోర్ట్ నెంబర్ 1 లో ఎన్ వి ఎస్ మరియు మహారాష్ట్ర ల మధ్య ప్రారంభం అయ్యాయి .ఈ మ్యాచ్ లో మహారాష్ట్ర 35 పాయింట్స్ తో గెలిచింది.28 వ మ్యాచ్ : కోర్ట్ నెంబర్ 2 లో గుజరాత్ మరియు మధ్యప్రదేశ్ ల మధ్య ప్రారంభం అయ్యాయి . ఈ మ్యాచ్ లో గుజరాత్ 4 పాయింట్స్ తేడా తో గెలిచింది.ఈ కార్యక్రమంలో జయరామ్ నాయుడు డైట్ లెక్చరర్, పోలా రమణ రెడ్డి, వైష్ణవి స్కూల్ కరస్పాండెంట్, మర్రి రవి మున్సిపల్ వైస్ చైర్మన్,రాజారత్నం ఐజాక్ కరస్పాండెంట్ జియాన్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, యంఈఒ రమణయ్యశెట్టి పిఈటిలు, క్రీడాకారులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్సార్ ఆసరా నాలుగో విడత మెగా చెక్కు పంపిణీ




**వేముల మేజర్ న్యూస్:** వేముల మండలం లోని స్థానిక వేముల లోని ఎంపిడిఓ కార్యాలయం ప్రాంగణం నందు మంగళవారం వైఎస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమం ను ఘనంగా ఎంపిడిఓ ఏ విజయ రాఘవ రెడ్డి,ఇంఛార్జి ఏపీఎం మంజునాథ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం వైకాపా వేముల మండల కన్వీనర్ నాగేళ్ళ సాంబశివారెడ్డి, వేముల జడ్పిటిసి కోకటం వెంకట బయపు రెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ ముఖ్య అతిథిలుగా హాజరు అయ్యారు.ముందుగా వైఎస్సార్ ఆసరా నాలుగో విడత లో బాగంగా వైకాపా వేముల మండల కన్వీనర్ నాగేళ్ళ సాంబశివారెడ్డి, వేముల జడ్పిటిసి కోకటం వెంకట బయపు రెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ అలాగే వెలుగు సిబ్బంది సర్పంచ్ సాకే రామాంజనమ్మ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రమాదేవి లు జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 498 డ్వాక్రా సంఘాల గ్రూపులు ఉన్నాయి అని,సంఘాలకు గానూ 4898 మంది లబ్దిదారులకు నాలుగు కోట్ల పది లక్షల ఎనబై వేల రూపాయలు లబ్ధిపొందుతారు అని అన్నారు. ఈ నాలుగో విడత వైఎస్ఆర్ ఆసరా నగదు నీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లబ్దిదారులు కి అకౌంట్ నందు జమ చేశారు అని అన్నారు.నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్ర లో అక్క చెల్లెమ్మ ల కోసం డ్వాక్రా రుణాలను నాలుగు దఫాలో మాపి చేస్తా అని అన్నట్లు గానే వారికి వరుసగా నాలుగో విడత వైఎస్సార్ ఆసరను అందిస్తున్నారు అని అన్నారు.అలాగే అక్క చెల్లెమ్మ ల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారు అని వారు తెలిపారు.అలాగే రాబోయే రోజుల్లో ప్రతి ఒక్క అక్క చెల్లెమ్మ జగన్ అన్న కి అండగా నిలబడి ప్రతి ఒక్కరూ వైఎస్సార్సీపీ కి ఓటు వేయాలి అని కోరారు.అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.అలాగే మండల సమాఖ్య అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకు ను వారు కట్ చేశారు,అనంతరం డ్వాక్రా మహిళలకు మెగా చెక్కు ను వారు అందజేశారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ నరసింహా రెడ్డి,ఎంపీటీసీ రామచంద్ర రెడ్డి,ఏపీఎం గురు రాజు, ఏపీజీబీ బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్ గౌడ్, ,సర్పంచ్ లు నాగెళ్ళ మహేశ్వర్ రెడ్డి, అర్జున,నారాయణ స్వామి,రంగనాథ ము,చెన్నారెడ్డి,రామాంజనేయ రెడ్డి,వెంకట కృష్ణయ్య, నగ మణికంఠ రెడ్డి,కో ఆప్షన్ మండి మా పీరా, వోక్స్ బోర్డ్ డైరెక్టర్ గౌస్ పీరా, మాజీ ఎంపీటీసీ మల్ రెడ్డి,సీసీ లు జ్యోతి,పవన్,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరు మొక్కలు నాటాలి

**కడప మేజర్ న్యూస్:** చెట్లను పెంచుట ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని మొక్కలను నాటాలని డిపార్ట్మెంట్ ఆఫ్ బోటాని హెడ్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం అన్నారు, కోడూరు నర్సరీ నుండి డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ లెక్చరర్ రాజనారాయణ ఎర్రచందనం మొక్కలను తీసుకొని రావడం జరిగింది, కోటిరెడ్డి మహిళా కళాశాల ఆవరణంలో విద్యార్థునుల చేత ఇంగ్లీష్ లెక్చరర్ రాజనారాయణతో కలిసి ఎర్రచందనం మొక్కలు నాటిన డిపార్ట్మెంట్ ఆఫ్ బోటాని హెడ్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం, అనంతరం వారు మాట్లాడుతూ ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో ఎర్రచందనం చెట్లు నల్లమల శేషాచలం అడవుల్లో బాగా పెరుగుతాయని అన్నారు, ప్రస్తుత కాలంలో విచక్షణ రహితంగా దొంగలు కొట్టి ఎర్రచందనం మొక్కలను నశింప చేస్తున్నారని పేర్కొన్నారు, మొక్కల విలువ తెలుసుకొని ప్రతి ఒక్కరూ చెట్లు నాటి పెంచాలని తెలియపరిచారు, అలాగే ప్రిన్సిపాల్ సలీం మాట్లాడుతూ కళాశాల క్యాంపస్ నందు హరితవనం చేయటంలో విద్యార్థులతో కలిసి అధ్యాపకుల చెట్లు నాటడం అభినందనీయమని అభినందించారు, ఈ కార్యక్రమంలో వై నాగరత్నమ్మ, హార్టికల్చర్ లెక్చలర్ సలీం, ఇంగ్లీష్ లెక్చరర్ అజ్మతుల్లా, హార్టికల్చర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# చిట్వేలి ఉపాధి హామీలో సమస్యలు ఎన్నో

-నేడు జరిగి సోషల్ ఆడిట్ ఓపెన్ ఫోరంలో కొంతమంది క్షేత్ర సహాయకులపై భారీ స్థాయిలో ఫిర్యాదులు



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అక్కడ పనిచేసే సిబ్బంది పనితీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు ఉన్నాయి. సోషల్ ఆడిట్ ఐదు మంది డిఆర్పిలతో ఐదు మంది విఎస్ఏ లతో నిర్వహించడం సర్వత్ర విమర్శలకు తావిస్తుంది. ఆడిట్ అంటే సంబంధిత మండలంలోని సంబంధిత పంచాయతీ నుండి ఐదు మంది విఎస్ఏ లను ఎంపిక చేసుకొని వి ఎస్ ఏ లకు ప్రాతినిధ్యం వహించే ఒక డిఆర్పి ఉండి ప్రతి జాబ్ హోల్డర్ ను కలిసి ప్రతి వర్క్ సైట్ కి వెళ్లి అక్కడ మెజర్మెంట్ కరెక్ట్ గా తీసుకుని చేయాలి తరువాత గ్రామ సభలు ఏర్పాటు చేసేటప్పుడు గ్రామం మొత్తం దండోరా వేయించి తెలియజేయవలసిన అవసరం ఉంది కానీ చిట్వేలి లో ఇలాంటి ప్రాసెస్ జరగలేదని ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు కొన్ని పంచాయితీలలో హైటెక్ స్థాయిలో మోసం జరుగుతున్నదని ముళ్ళ కంపల వల్ల నీరు ఎక్కువగా ఉండటం వల్ల ఆ ప్రాంతాలకు మేము వెళ్లలేదని డిఆర్పిలు చెప్పడం ఎంతవరకు సమంజసమో పోలోపల్లి పంచాయతీలో క్షేత్ర సహాయకు నీ పై గ్రామ ప్రజలు ఆధారాలతో సహా సంబంధిత సోషల్ ఆడిట్ సిబ్బందికి అందించిన ఓపెన్ పోరానికి వచ్చిన పిడి మద్దిలేసుఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అవినీతిపరుడు కాపాడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ప్రజలు అంటున్నారు పూర్తిస్థాయిలో పోలోపల్లి పంచాయతీకి సంబంధించిన పనులు సంబంధించిన వర్కలన్నింటినీ డిఆర్పి ఓపెన్ ఫోరంలో చదవకుండా నిష్క్రమించడం దానికి ఉన్నతాధికారులుబాసటగా నిలవడం అక్కడ పనిచేస్తున్న క్షేత్ర సహాయకుని పలుకుబడి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతున్నది అతని వెనక ఎలాంటి రాజకీయ శక్తులు ఉన్నాయోనని వారే అతనిని కాపాడుతున్నారని అవినీతిని ప్రోత్సహిస్తున్నారని ప్రజలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు

# బహుజన రాజ్యాధికార సదస్సు కరపత్రాలు ఆవిష్కరణ

- బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మదనపల్లె పట్టణంలోని సిఎస్ఐ ఫంక్షన్ హాల్ నందు ఈనెల మూడవ తేదీ (శనివారం) నిర్వహించ తలపెట్టిన బహుజన రాజ్యాధికార సదస్సుకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం స్థానిక బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయం నందు బీఎస్పీ ఏపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ మరియు ఆ పార్టీ నాయకులు విడుదల చేశారు.ఈ సందర్భంగా బందెల గౌతమ్ కుమార్ మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా సాగే ఈ సదస్సుకు జాతీయ,రాష్ట్రస్థాయి ప్రముఖులు హాజరవుతున్నారన్నారు.కావున మదనపల్లి నియోజకవర్గం నుండే కాకుండా జిల్లా నలుమూలల నుండి ప్రజలందరూ వేలాదిగా తరలివచ్చి బహుజన రాజ్యాధికార సదస్సును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ మదనపల్లి నాయకులు రమణ,బాలాజీ,శ్రీనాథ్,పతి,సంధ్య,అరుణ్, శివ,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# 6వ రోజు క్యాంప్ లో ర్యాలీ




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల వారు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు లో భాగంగా ఆరవ రోజు మంగళవారం బొజ్జవారిపల్లె గ్రామంలో వివిధ అంశముల పైన ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మలముత్రాలు మానేద్దాం మరుగుదొడ్లను వాడుదాం, ప్లాస్టిక్ కవర్లు వాడొద్దు ప్రాణాలు తీయొద్దు, దిశా మహిళా రక్షణ మీ భద్రతే మా బాధ్యత, ఒమిక్రాన్ తో జరభద్రం బ్రదరూ వంటి వివిధ స్లోగన్లతో గ్రామంలో ప్రజలను చైతన్య పరుస్తూ ఎన్ఎస్ఎస్ వాలెంటైర్స్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో గ్రామ సర్పంచ్ వెంకటరమణారెడ్డి, స్కూల్ ఇన్చార్జి ఉపాధ్యాయుడు భద్రయ్య, గ్రామ పెద్దలు, ప్రిన్సిపల్ టీ చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# అన్నమయ్య డీసీసీ అభినందన సభ

**రాయచోటి, మేజర్ న్యూస్:** ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.యస్. షర్మిల ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమ్మడి కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేసినందుకు పూర్తి సహకారాన్ని అందించిన అన్నమయ్య జిల్లా లోని రాయచోటి, రాజంపేట, రైల్వే కోడూరు, పీలేరు, పుంగనూరు, మదనపల్లి, తంబళ్లపల్లె కాంగ్రెస్ పార్టీ కన్వీనర్లకు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల అధ్యక్షులకు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, అన్ని, మండల అధ్యక్షులకు, ప్రత్యేకంగా రాజంపేట పార్లమెంటరీ నాయకుడు గాజుల భాస్కర్, కోడూరు కంటెస్టెంట్ అభ్యర్థి గోసాల దేవి, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి శాంతయ్య,రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీలకు డిసిసి అధ్యక్షులు షేక్ అల్లాబకష్ కృతజ్ఞతాభి వందనాలు తెలియజేశారు.మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో అభినందన అభినందన సభను ఏర్పాటు చేశారు. సమావేశాలకు అపూర్వ స్పందన లభించిందని ఆమె నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అందరూ పార్టీకి పనిచేయడానికి ఉత్సవాన్ని మరింత పెంచాలని ఆయన చెప్పారు. ఇక ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చేసినట్టే అన్నారు.



# రాజు కుంటలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



**చిట్వేలి మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాజుగుంట పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రభుత్వ చిట్వేలు పిహెచ్ సి వైద్యులు అబ్దుల్ వకీల్ అన్సారి అధ్యక్షతన జరిగినది జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మొదటి పేస్ లో జరిగిన రోగులను ప్రస్తుతం జరుగుతున్న జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పర్యవేక్షించడం కొత్తగా ఎవరైనా ఆరోగ్యం బాగాలేక ఉన్న వారిని పర్యవేక్షించి నమోదు చేసుకోవడం వారికి చికిత్స చేయడం ఇలాంటివి చేయడంతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు బాధపడుతున్న వ్యక్తులను మరియు ఆరోగ్యం బాగాలేక ఇబ్బంది పడుతున్న వారిని ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఉన్న హాస్పిటల్స్ రే ఫర్ చేయడం లాంటివి ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతాయని వారు తెలియజేశారు ప్రజలు భారీ సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అనేక రకాల ప్రభుత్వ వైద్యులు కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్యం బాగా లేని వారికి పరీక్షలు చేయడం జరిగినది ఇంతకుముందు ప్రైవేట్ హాస్పిటల్స్ వారు ఇలా ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసేవారు కానీ ప్రస్తుతం ప్రభుత్వం ఆరోగ్యమే తమ ప్రథమ ఉద్దేశంతో ప్రభుత్వం భావించి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించడం జరుగుతున్నది ఈ కార్యక్రమంలో స్థానిక రాజ కుంట సచివాలయ కన్వీనర్రి కనకరాజా స్పెషలిస్ట్ డాక్టర్ హరినాథ్ ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ మాధవ మోహన్ రెడ్డి జనరల్ సర్జన్ కంటి వైద్యులు ఓబులేసు హెల్త్ ఆఫీసర్ విజయకుమార్ ఏఎన్ఎం పరిదా ఆశా వర్కర్లు వాల్ ఇంటర్లో సచివాలయ సెక్రటరీ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఎమ్మెల్సీపై ఘాటుగా విమర్శించిన సింహాద్రిపురం మండలం ఇంచార్జ్, వైస్ ఎంపీపీ

**పులివెందుల మేజర్ న్యూస్:** మెగమూరు వాగు టిడిపి వాళ్లకు కల్పతరువని నీరు చెట్టు కింద చేసిన పనులె మళ్ళీ చెస్తూ బిల్లు చేసుకునేవారని, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం లొ ఒక వర్క్ చేస్తే బిల్లు చేయాలంటే దానికి సిస్టం ఉంటుందని ఎలా పడితే అలా డ్రా చేయడానికి ఉండదని టిడిపి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి అంతమాత్రం కూడా తెలియదని సింహాద్రిపురం మండల వైకాపా ఇంచార్జ్ శ్రీకాంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా వారు మాట్లాడుతూ మీ ప్రభుత్వంలో మాదిరి అవినీతి చేయలేదని ప్రతి పని కరెక్ట్ గా ఉంటుందని ఎప్పుడైనా చూసుకోవచ్చు అని అన్నారు.మెగమూరు వాగులో ఒక్క చిన్న తప్పు చూపిస్తే చూపించిన మీరు ఏం చెప్పినా దానికి సిద్ధం అన్నారు. కాంబల్లి గ్రామానికి సంబంధించి నీరు చెట్టు కింద ఎంత దోచుకున్నారొ అందరికీ తెలుసన్నారు. టిడిపి మూడు టర్మల్ ప్రభుత్వం ఉందని పులివెందులకు ఏం అభివృద్ధి చేశారొ చెప్పే దమ్ము ధైర్యం ఉంద అని ప్రశ్నించారు. వైయస్సార్ వచ్చిన తర్వాతే పులివెందులలో ఇరిగేషన్ ప్రాజెక్టులు తెచ్చి ప్రతి ఎకరాకు నీరు అదించె ప్రాజెక్ట లు తయారు చేశారని అన్నారు.పులివెందులలో టిడిపి ప్రభుత్వంలో ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వాలెదని అన్నారు. ఈ ప్రభుత్వంలో 95 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చామని అన్నారు. పులివెందుల నియోజకవర్గంలో 700 కోట్ల రూపాయల తో రోడ్లు వేయడం జరిగిందని అన్నారు. టిడిపి మూడుసార్లు ప్రభుత్వం వచ్చిందని ఈ ప్రాంతానికి ఏం చేశారని ప్రశ్నించారు. వైసిపి అభివృద్ధి చూసి టిడిపి వారికి కళ్ళు మూసుకుపోతున్నాయని అన్నారు. 95% ప్రజలు మా వెనక ఉన్నారని అన్నారు.టిడిపి ప్రభుత్వంలో నీరు చెట్టు కింద జరిగిన అవినీతి ప్రపంచంలో ఎక్కడ అంతా అవినీతి జరిగి ఉండదని అన్నారు. పశు వుల షెడ్ లో పేరు చెప్పి చాలా డబ్బులు డ్రా చేశారని అన్నారు. రాంగోపాల్ వద్ద ఎంత డీకేటి భూముందో పులివెందుల ప్రజల కు తెలుసన్నారు. ప్రతి ఒక్క కాంట్రాక్టర్లను రియల్ ఎస్టేట్ వ్యాపారాలను బెదిరించి డబ్బులు సంపాదిస్తున్నాడని అన్నారు. టిడిపి ఇన్చార్జ్ బిటెక్ రవి మాట్లాడుతూ వైసిపి వారు డబ్బులు పంచుతున్నారని ఆరోపించారని మా దగ్గర అవినీతి సొమ్ము లేదని టిడిపి వద్దనే అవినీతి సొమ్ము ఉందని మేమైతే ఎవరికి ఒక్క రూపాయి డబ్బులు ఇవ్వలేదని కార్యకర్తలు అందరూ మా వైపే ఉన్నారని అన్నారు. స్వచ్ఛమైన కార్యకర్తలు మా వైపు ఉన్నారని అన్నారు. దేశంలోనే అవినీతికి సామ్రాజ్యానికి చక్రవర్తి ఎవరంటే చంద్రబాబు నాయుడు అని చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం వైకాపా నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్, బ్రహ్మానంద రెడ్డి ఇతర వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జగన్ ప్రభుత్వంలోనే మహిళా సాధికారతకు పెద్దపీట

**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు నియోజకవర్గంలోని ఖాజీపేట మండలానికి సంబంధించి902 స్వయం సహాయక సంఘాల సంబంధించి రూ.8,31,37,804 కోట్ల రూపాయలను 4వ విడత వైఎస్ఆర్ ఆసరా మంజూరుమైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డిజగనన్న ప్రభుత్వం లొనే మహిళలకు పెద్ద పీఠ వేసి మహిళల సాధికారతకు అహర్నిశలు కృషి చేసి సంక్షేమ క్యాలండర్ పెట్టి సంక్షేమ పథకాల పండుగలే పండుగలు జరుపుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు.స్థానిక ఖాజీపేట మండల కేంద్రంలో ని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో 4వ విడత వైయస్సార్ ఆసరాకార్యక్రమం జరిగింది.



ఈ సందర్భంగా మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని పేద, నిరుపేదలకు “ నవరత్నాలు” కార్యక్రమం ద్వారా అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. జగనన్న ప్రభుత్వం లొనే మహిళా ఆర్థిక స్వావలంబన సాధికారతకు పెద్ద పీఠ వేసి వైయస్సార్ ఆసరా పథకమని అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ఒక ప్రభుత్వ పథకాల క్యాలండర్ ను ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అన్నారు.మహిళల సమగ్ర అభివృద్ధి, ఆర్థిక సాధికారత లో భాగంగా ప్రభుత్వం నవరత్నాలు లో భాగంగా “వైయస్సార్ ఆసరా” పేరుతో పథకాన్ని ప్రవేశపెట్టి బీసీ, ఎస్సీ, ఎస్ టి, మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలకు ఆర్థిక సహాయం అందించడానికి ప్రత్యేక సంక్షేమ కార్యక్రమమే “వైయస్సార్ ఆసరా” అని అన్నారు. వైయస్సార్ ఆసరా” మహిళా లబ్ధిదారులకు కుటుంబ స్థాయిలో మెరుగైన జీవనోపాదులను అందిపుచ్చుకునే విధంగా అవకాశాలను కల్పించడం, సంపద సృష్టి ఆదాయ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా సుస్థిరమైన జీవనోపాధి కంటి కల్పించడమే లక్ష్యమన్నారు.మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దటం మనమహిళల జీవితాల్లో మరిన్ని మనకుటుంబంలో సుస్థిరమైన ఆదాయం రావాలని, మనకు కాంతులు తీసుకురావాలని, మనంగా సృష్టించుకునే వ్యాపార మరియు జీవనోపాధి అవకాశాలకు ఈ డబ్బును ఉపయోగించుకుని మనంఅర్థికంగా అభివృద్ధి చెందుతూ కావాలనే మంచి ఆలోచనతో ఈ పథకాన్ని అమలు చేయడం జరిగింది. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ డి గంగాధర్ రెడ్డి, కాజీపేట ఎంపీపీ,అబూబకర్ సిద్ధిక్,సొసైటీ చైర్మన్ పి.వి రాఘవరెడ్డి , ఖాజీపేట మండల జెసిఎస్ కన్వీనర్ గోపాల్ స్థానిక ఎంపీటీసీలు, సర్పంచ్లు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పొదుపు సంఘాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.